/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శనివారం
17-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 162
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

జ్యేష్ఠ మాసం, శనివారం, తిథి : చతుర్దశి ఉ.09.11 వరకు, నక్షత్రం: రోహిణి , మ : 04.25 వరకు, వర్జ్యం: రా.10.25-12.07 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.30-08.22 వరకు, రాహుకాలం: ఉ.09.01-10.39 వరకు



పుతిన్‌తో యూఏఈ అధ్యక్షుడు అల్-నహ్యాన్ భేటీ 2



## ఐరాసలో యోగా..

వైట్‌హౌస్ ఆతిథ్యం

ప్రధాని మోదీ అమెరికా షెడ్యూల్ ఖరారు

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఏటా నిర్వహించుకోవాలని 9 ఏళ్ల క్రితం ఇదే ఐరాస సర్వసభ్య సమావేశంలో ప్రధాని మోదీ తొలిసారి ప్రతిపాదించారు. ఆ తర్వాత ఐరాస ప్రధాన కార్యాలయంలో యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాని పాల్గొనడం ఇదే తొలిసారి.. 2



## చరిత్రపై ప్రతీకారం..

మాయం కానున్న నెహ్రూ మ్యూజియం

నెహ్రూ మ్యూజియం పేరు మార్పుపై జైరాం రమేశ్ ఫైర్..

ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం అండ్ సొసైటీగా మార్పు 2



## బెంగాల్‌లో ఎన్నికలు..

గవర్నర్‌కు మమతా బెనర్జీ కౌంటర్

లబ్ది కోసం అడ్డంకులు సృష్టిస్తున్నారు

కేంద్రం ఓ కారణం వెతుకుతోంది 2

మంచిమాట

జీవితంలోని కొన్ని క్షణాలు జ్ఞాపకాలుగా మారినపుడు పడే బాధ చాలా కష్టమైనది, మనతో ఉన్నప్పుడే వాటి విలువను గుర్తించాలి.

శుభోదయం

# ఇది మహాయజ్ఞం..

## 'జగనన్న కాలనీలు కాదు... ఊళ్లు నిర్మిస్తున్నాం'



గుడివాడ పరిధిలో 8,912 టిడ్కో ఇళ్లకు ప్రారంభం



టిడ్కో ఇళ్లను ఉచితంగా ఇస్తామన్న హామీ నెరవేర్చా

పేదలకు చంద్రబాబు చేసిందేమీ లేదు

గుడివాడలో పేదలకు చంద్రబాబు ఒక్క సెంట్ స్థలం, ఇళ్లు కానీ ఇవ్వలేదు

మరోమారు మోసం చేసేందుకు వస్తున్నాడు జాగ్రత్త

మేనిఫెస్టోలో చెప్పిన వాగ్దానాలను 99 శాతం నెరవేర్చాం

టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం

మీ ఇంట్లో మంచి జరిగి ఉంటే వైసీపీకి అండగా నిలవండి : సీఎం జగన్

కృష్ణా, జూన్ 16 (మనం న్యూస్): రాష్ట్రంలోని అతిపెద్ద టిడ్కో లే అవుట్లలో ఒకటైన కృష్ణా జిల్లా గుడివాడ మునిసిపాలిటీ పరిధిలోని మల్లాయపాలెం లో 77 ఎకరాల్లో నిర్మించిన 8,912 టిడ్కో ఇళ్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. గుడివాడలో టిడ్కో గృహ సముదాయాన్ని ప్రారంభించిన సీఎం జగన్ అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో వైఎస్.జగన్ మాట్లాడుతూ.. రాష్ట్ర సర్కార్ నిర్మిస్తుంది జగనన్న కాలనీలు కాదు.. ఊర్లు అని అన్నారు. అధికారంలోకి వస్తే ఉచితంగా టిడ్కో ఇళ్లు ..మిగతా 2లో



## తుఫాను బీభత్సం

కచ్ ప్రాంతంలో తీరం దాటిన తుఫాన్

గాలి వేగానికి కూలిన విద్యుత్ స్తంభాలు, చెట్టు

విద్యుత్ నిలిచి పోవడంతో అంధకారంలో పలు గ్రామాలు

భారీ స్థాయిలో కురుస్తున్న వర్షంతో జనజీవనం అతలాకుతలం

మేకలను రక్షించేందుకు వెళ్లిన తండ్రీ,కుమారుల గల్లంతు

రాష్ట్రంలో 99 రైళ్లను రద్దు చేసిన రైల్వే శాఖ

వివరాలు.. 2లో

## ప్రజా తిరుగుబాటు మొదలైంది



వైసీపీ నేతలు రాష్ట్రంలో పంచ భూతాలను మింగేశారు : చంద్రబాబు

హద్ హుద్‌కు భయపడని విశాఖవైసీపీ అక్రమార్కులకు వణికిపోతోంది!

రాష్ట్రాన్ని గాడిలో పెట్టడమే నా లక్ష్యం

కుప్పంలో మీడియాతో చంద్రబాబు చిట్ చాట్

కుప్పం, జూన్ 16, (మనం న్యూస్): రాష్ట్రంలో వైసీపీ నాయకులు పంచభూతాలను మింగేసారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ..మిగతా 2లో

## ఏపీయే ముందంజ



సెంట్రల్ కంటే రాష్ట్ర జీఎస్టీ వసూళ్లలో అగ్రస్థానం

విజయవాడలో ప్రాంతీయ జీఎస్టీ కార్యాలయం ప్రారంభం

తెలిసారి ఇన్వర్ట్ పిరమిడ్ తరహాలో సంస్కరణలు

పెండింగ్ కేసులు పరిష్కరించేందుకు లీగల్ సెల్ ఏర్పాటు

202223లో రూ.28,103 కోట్ల పన్ను వసూలు..

పరిపాలన, ఆర్థిక పరిస్థితిపై ఎక్కడైనా చర్చకు రెడీ

ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

విజయవాడ, జూన్ 16 (మనం న్యూస్): సెంట్రల్ జీఎస్టీతో పోలిస్తే ఏపీలో 4 శాతం మేర అదనంగా పన్ను వసూళ్లు అయ్యాయని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... పాలన రాదు, ఆదాయం లేదు అంటూ ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలు బాధ్యతారాహిత్యమని వ్యాఖ్యలు చేశారు. పాలన రాకపోతే గడచిన నాలుగేళ్లగా పన్ను వసూళ్లు ఎలా పెరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో రహదారులు అన్ని బాగుంటే ఎక్కడో దెబ్బ తిన్న ఒక్క రోడ్డు గురించి మీడియా రాస్తోందని మండిపడ్డారు. గతంలో కంటే మెరుగ్గా రహదారులపై ప్రభుత్వం వ్యయం చేస్తోందన్నారు. ఎప్పుడో ఒకసారి మాత్రమే వేతనాలు ఆలస్యం అయ్యాయి అంతే అని చెప్పుకొచ్చారు. కోవిడ్ కష్టాలు ఉన్నప్పటికీ ఎక్కడా ..మిగతా 2లో

## ఆర్థికస్థితిపై చర్చకు ఎప్పుడూ సిద్ధమే

సీఎం జగన్ వస్తే చర్చిస్తాం : యనమల



అమరావతి, జూన్ 16 (మనం న్యూస్): రాష్ట్ర ఆర్థికస్థితిపై సీఎం జగన్ మోహన్ రెడ్డి బహిరంగ చర్చకు వస్తే.. తాము సిద్ధమని గతంలోనే చెప్పామని.. దానికి కట్టుబడి ఉన్నామని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు స్పష్టం చేశారు. ఆర్థిక పరిస్థితిపై అబద్ధాలతో ఎంతోకాలం గడపలేరని అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఎప్పుడో ఒకసారి బయటకు వచ్చి అడ్డగోలుగా అబద్ధాలు చెప్పి వెళ్లిపోవడం కాదని.. దమ్ముంటే రాష్ట్ర ..మిగతా 2లో

## పుంజుకుంటున్న నిర్మాణరంగం

ఆధునిక సాంకేతికత అందుబాటులోకి రావాలి

ఎక్స్పో 2023 ప్రాంభోత్సవంలో మంత్రి అమర్నాథ్

విశాఖపట్టణం, జూన్ 16 (మనం న్యూస్): రాష్ట్రంలో నిర్మాణ రంగానికి చేయూతను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. విశాఖ ఎంవిపి కాలనీలోని గాదిరాజు ప్యాలెస్‌లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం చాప్టర్ ఏర్పాటు చేసిన కాంటక్ ఎక్స్పో 2023ని మంత్రి అమర్నాథ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ.. కోవిడ్ తరువాత ఇప్పుడిప్పుడే నిర్మాణం పుంజుకుంటుందని, అందుకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఈ నేపథ్యంలో దేశంలోని 8వ అతిపెద్ద నగరంగా, జనాభాపరంగా పదవ




నగరంగా, 9వ సంపదమంతమైన నగరంగా విశాఖ నగరం ఖ్యాతిని అర్జించింది అని అమర్నాథ్ చెప్పారు. ఈ నగరాన్ని మెట్రోపాలిటన్ సిటీగా తీర్చిదిద్దాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దేశంలో ప్రముఖ నగరాల అభివృద్ధిలో బిల్డర్స్ అసోసియేషన్ పాత్ర కీలకంగా ఉందని, విశాఖ అభివృద్ధికి కూడా బిల్డర్స్ అసోసియేషన్ పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. త్వరలోనే ..మిగతా 2లో



## శాంతి భద్రతలు భేష్

విశాఖ పోలీసులు అలర్ట్‌గా ఉన్నారు కాబట్టే కిడ్నాపర్లను పట్టుకోగలిగాం: డీజీపీ

ఈ కేసుతో శాంతిభద్రతలను ముడిపెట్టరాదు

కిడ్నాపర్ల నుంచి డబ్బు స్వాధీనం చేసుకున్నాం

మీడియాతో ఏపి డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి

అమరావతి, జూన్ 16 (మనం న్యూస్): విశాఖలో కిడ్నాప్ ఘటనపై డీజీపీ రాజేంద్రనాథ్ వివరణ ఇచ్చారు. డబ్బు కోసమే కిడ్నాప్ చేశారని స్పష్టం చేశారు. అలాగే, రాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్ఠంగానే ఉన్నాయని వెల్లడించారు. రౌడీషీటర్లు లేకుండా విశాఖ ప్రశాంతంగా ఉంది. ఏపీ క్రైమేట్ తగ్గిందని స్పష్టం చేశారు. కాగా, డీజీపీ రాజేంద్రనాథ్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కిడ్నాప్ విషయం విశాఖ ఎంపీ ఫోన్ చేసి అక్కడి సీపీకి సమాచారం ..మిగతా 2లో

# ఐరాసలో యోగా..

న్యూఢిల్లీ, జూన్ 16 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ విదేశీ పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 20 నుంచి 25 వరకు ఆయన అమెరికా, ఈజిప్టు దేశాల్లో పర్యటించనున్నట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ శుక్రవారం అధికారికంగా వెల్లడించింది. జూన్ 21న న్యూయార్క్‌ని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలకు ప్రధాని నేతృత్వం వహించనున్నట్లు విదేశాంగ శాఖ తెలిపింది. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఏటా నిర్వహించుకోవాలని 9 ఏళ్ల క్రితం ఇదే ఐరాస సర్వసభ్య సమావేశంలో ప్రధాని మోదీ తొలిసారి ప్రతిపాదించారు. ఆ తర్వాత ఐరాస ప్రధాన కార్యాలయంలో యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాని పాల్గొనడం ఇదే తొలిసారి. జూన్ 21న ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు ఈ యోగా సెషన్ జరగనుంది. ఇందులో ఐరాస ఉన్నతాధికారులు, పలు దేశాల రాయబారులు, దౌత్యవేత్తలు పాల్గొననున్నారు.

**మోదీకి బైడెన్ ఆతిథ్యం..**

ఇక, అమెరికా పర్యటనలో భాగంగా జూన్ 22న ప్రధాని మోదీ వాషింగ్టన్‌లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో సమావేశం కానున్నారు. అదే రోజు సాయంత్రం అధ్యక్షుడు బైడెన్, ప్రథమ మహిళ జిల్ బైడెన్.. మోదీకి అధికారిక విందు ఇవ్వనున్నారు. దీనికంటే ముందు అమెరికా కాంగ్రెస్ ఉభయ సభలనుద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించనున్నట్లు విదేశాంగ శాఖ తమ ప్రకటనలో వెల్లడించింది.

జూన్ 23న అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్, విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ కలిసి ప్రధానికి ఆతిథ్యమివ్వనున్నారు. వాషింగ్టన్లో ప్రధాని పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. కంపెనీల సీఈవోలు, పలు రంగాల నిపుణులతో ఆయన చర్చలు జరపనున్నారు. ప్రవాస భారతీయులతో ముచ్చటించనున్నారు. అమెరికా పర్యటన నుంచి ప్రధాని నేరుగా ఈజిప్టు వెళ్లనున్నారు. జూన్ 24, 25 తేదీల్లో ఆయన ఆ దేశంలో పర్యటించనున్నారు. ప్రధాని హోదాలో మోదీ ఆ దేశానికి వెళ్లనుండటం ఇదే తొలిసారి.

# చరిత్రపై ప్రతీకారం..

న్యూఢిల్లీ, జూన్ 16 : నెహ్రూ మెమోరియల్ మ్యూజియం పేరు మార్పుపై ప్రధాని నరేంద్ర మోదీని కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేశ్ విమర్శించారు. నెహ్రూ మ్యూజియం ప్రపంచ మేధోసంపత్తికి నిలయంగా ఉందని అన్నారు. అనేక పుస్తకాలకు, 59 ఏళ్ల చరిత్రకు సాక్ష్యంగా ఉందని చెప్పారు. ఈ చర్య ప్రతీకారంతో కూడినదని ఆరోపించారు. భారతదేశ రూపశిల్పి పేరును, వారసత్వాన్ని రూపమాపడానికి కావాల్సినవన్నీ ప్రధాని చేస్తున్నారు. సామాన్యుడు అభద్రతా భావంతో బతికేలా చేయడమే విశ్వగురువుగా అనాలా? అని ప్రశ్నించారు. గురువారం ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం పేరును ప్రధానమంత్రి మ్యూజియం అండ్ సొసైటీగా పేరు మార్చారు. తొలి ప్రధాని నెహ్రూ అధికారిక భవనాన్నే మ్యూజియంగా మార్చేశారు. దీనికి ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షుడు కాగా.. రక్షణ శాఖా మంత్రి రాజ్నాథ్ సింగ్ ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభద్రతాభావంతో అణగారిపోతున్న సూక్ష్మజీవి అని మండిపడింది. కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ శుక్రవారం ఇచ్చిన ట్వీట్‌లో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అనేక అభద్రతలతో క్రుంగిపోతున్న సూక్ష్మజీవి అని ఆరోపించారు. మన దేశ తొలి ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూకు పేరు, ప్రతిష్ఠలు, గొప్ప వారసత్వం ఉన్నాయని చెప్పారు. ఆయన భారత దేశ రూపశిల్పి అని తెలిపారు. ఆయనను గుర్తు చేసుకుంటూ మ్యూజియం అండ్ లైబ్రరీకి ఆయన పేరును పెట్టినట్లు తెలిపారు.

# బెంగాల్‌లో ఎన్నికలు..

కోల్‌కతా, జూన్ 16 : పశ్చిమ్బెంగాల్లో వచ్చే నెలలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ అనుకున్నట్లే ప్రశాంతంగా పూర్తయిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తెలిపారు. గవర్నర్ సీవీ ఆనంద బోస్ ఊహించినట్లుగా ఎలాంటి హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోలేదని చెప్పారు. గురువారం దక్షిణ 24 పరగణాల జిల్లాలోని భంగర్ ప్రాంతంలో చోటు చేసుకున్న ఘర్షణలతో తృణమూల్ కాంగ్రెస్‌కు ఎలాంటి సంబంధం లేదని, అది వీధి గూండాలు చేసిన పని అని ఆమె అన్నారు. రాష్ట్రంలోని మొత్తం 3,317 పంచాయతీలకు నిర్వహిస్తున్న ఎన్నికలకు నిన్నటితో నామినేషన్ గడువు పూర్తయింది. మొత్తం 2.3 లక్షల మంది నామినేషన్లు దాఖలు చేయగా... అందులో తృణమూల్ కాంగ్రెస్ మద్దతుదారులు 80 వేల మంది ఉన్నట్లు మమతా బెనర్జీ వెల్లడించారు. భంగర్ ఘర్షణలపై గవర్నర్ సీవీ ఆనంద బోస్ స్పందిస్తూ..'పోలైన ఓట్ల ఆధారంగా ఎన్నికల్లో విజయం ఉంటుంది. అంతేగానీ, ఎంత మంది చనిపోయారన్న దాన్నిబట్టి కాదు' అని వ్యాఖ్యానించారు. దీనిపై భంగర్ సమీపంలో నిర్వహించిన ఓ సమావేశంలో మమత స్పందిస్తూ.. రాష్ట్రంలో ఘర్షణ వాతావరణమే ఉంటే.. లక్షల నామినేషన్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. భంగర్ ప్రాంతంలో జరిగిన అల్లర్లతో తృణమూల్ కాంగ్రెస్‌కు ఎలాంటి సంబంధం లేదని మమతా బెనర్జీ అన్నారు. ఇది ఎన్నికలు జరగకూడదని భావిస్తున్న కొందరు వీధి గూండాలే హింసను సృష్టించారన్నారు. ఘర్షణల కారణంగా తాము నామినేషన్ వేయలేకపోయామని చెబుతున్న వారంతా.. 2 లక్షలకుపైగా నామినేషన్లు దాఖలైన విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించి, ఎన్నికలను అడ్డుకోవాలని భాజపా, కాంగ్రెస్, సీపీఐ (ఎం) భావిస్తున్నాయని మమతా బెనర్జీ విమర్శించారు. పంచాయతీ ఎన్నికలకు ఇంత పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలైన రాష్ట్రం దేశంలో ఎక్కడైనా ఉందా? అని ఆమె ప్రశ్నించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగబోతుంటే.. అడ్డంకులు సృష్టించి లబ్ధి పొందాలని ప్రతిపక్షాలు కుటిల ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. కేంద్ర బలగాలను రాష్ట్రంలో మోహరించేందుకు భాజపా ప్రభుత్వం ఓ కారణం వెతుకుతోందని మమతా బెనర్జీ విమర్శించారు. ఇటీవల మణిపుర్‌లోనూ కేంద్రం తన బలగాలను మోహరించిందని.. ఆందోళనకారులు, బలగాల మధ్య కాల్పుల్లో దాదాపు 150 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఇదే ఘర్షణల్లో తాజాగా కేంద్ర మంత్రి ఇల్లు కూడా దగ్ధమైన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. అదే పరిస్థితిని పశ్చిమ్బెంగాల్లోనూ తీసుకురావాలని కేంద్రం ప్రయత్నిస్తోందని మమత ఆరోపించారు. 2003 పంచాయతీ ఎన్నికల సమయంలోనూ పశ్చిమ్బెంగాల్లో కేంద్రబలగాలను మోహరించడంతో 70 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు జులై 11న ఎన్నికలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే.

# తుఫాను బీభత్సం

అహ్మదాబాద్, జూన్ 16 : అతి తీవ్ర తుఫాను బిపర్‌జాయ్ గుజరాత్ తీరాన్ని తాకింది. గురువారం రాత్రి కచ్ ప్రాంతంలోని లఖ్‌పత్ సమీపంలో తీరాన్ని తాకింది. దీని ప్రభావంతో గుజరాత్ తీరంలో భీకర గాలులు వీస్తున్నాయి. కచ్, సౌరాష్ట్ర ప్రాంతాల్లో కుండపోతగా వర్షం కురుస్తున్నది. తుఫాను తీరాన్ని దాటే సమయంలో గంటకు 185 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. బిపర్‌జాయ్ తుఫాను కేంద్రం దాదాపు 50 కిలోమీటర్ల వ్యాసంతో ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అరేబియా సముద్రంలో పది రోజులకుపైగా కొనసాగిన తొలి తుఫానుగా ఇది నిలిచిపోతుందన్నారు. కాగా, గుజరాత్‌లోని తీరప్రాంతాల్లో బిపర్‌జాయ్ తుఫాను బీభత్సం సృష్టిస్తున్నది. బలమైన ఈదురుగాలుల ధాటికి వందల సంఖ్యలో చెట్లు నేలకొరిగాయి. ఇండ్లు కూలిపోయాయి. సౌరాష్ట్ర, కచ్ తీరాలతోపాటు ద్వారకలోని గోమతి ఘాట్, దమణ్ ప్రాంతంలో సముద్రం అల్లకల్లోలంగామారింది. భీకర గాలులతో కచ్ జిల్లాలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఇక మోర్బీ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండటం తోపాటు 115 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. దీంతో చెట్లు కూలిపోగా, 300 విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయని అధికారులు తెలిపారు. దీంతో సుమారు 45 గ్రామాలు అంధకారంలో చిక్కుకున్నాయన్నారు. తుఫాను కారణంగా ఇద్దరు మరణించగా, 22 మంది గాయపడ్డారని తెలిపారు. దీని ప్రభావంతో గుజరాత్ తీరంలో భీకర గాలులు వీస్తున్నాయి. గంటకు 185 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. కచ్, సౌరాష్ట్ర తదితర ప్రాంతాల్లో కుండపోతగా వర్షం కురుస్తోంది. భావ్ నగర్ జిల్లాలో కురిసిన భారీ వర్షం కారణంగా వరద పోటెత్తింది. దీంతో లోయలో చిక్కుకున్న మేకలను రక్షించేందుకు వెళ్లి తండ్రి, కుమారుడు ప్రాణాలు కోల్పోయారు. గురువారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షం కారణంగా సిహోర్ పట్టణానికి సమీపంలోని భండార్ గ్రామం గుండా వెళ్తున్న లోయలోకి భారీగా వరద నీరు ప్రవహించింది. దీంతో లోయలో ఉన్న మేకలను రక్షించేందుకు రామ్ జీ పర్మార్ (55), అతని కుమారుడు రాకేష్ పర్మార్ (22) అక్కడికి వెళ్లారు. మేకలను కాపాడే క్రమంలో వరద ఉధృతి కారణంగా నీటిలో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో 22 మేకలు కూడా మృతి చెందినట్లు తెలిపారు. కాగా, గుజరాత్‌లోని తీరప్రాంతాల్లో బిపర్‌జాయ్ తుపాను బీభత్సం సృష్టిస్తోంది. బలమైన ఈదురుగాలుల ధాటికి వందల సంఖ్యలో చెట్లు నేలకొరిగాయి. ఇళ్లు కూలిపోతున్నాయి. సౌరాష్ట్ర, కచ్




తీరాలతోపాటు ద్వారకలోని గోమతి ఘాట్, దమణ్ ప్రాంతంలో సముద్రం అల్లకల్లోలంగామారింది. భీకర గాలులతో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. దీంతో తీర ప్రాంతాల్లోని దాదాపు 940 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మరోవైపు తుపాను తీరందాటిన ప్రాంత పరిసరాల్లో అధికారులు 144 సెక్షన్ విధించారు. ద్వారకలోని ప్రాచీన ఆలయం సహా స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలను, గిర్ సోమ్‌నాథ్ జిల్లాలోని సోమ్‌నాథ్ ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. 18 ఎన్డీఆర్ఎఫ్, 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలతోపాటు రోడ్లు,భవనాల శాఖకు చెందిన 115 బృంధాలను అధికారులు సిద్ధంగా ఉంచారు. తుఫాను కారణంగా రాష్ట్రంలో 99 రైళ్లను రైల్వే శాఖ రద్దుచేసింది.

# ఇది మహాయజ్ఞం..

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. జగనన్న కాలనీల్లో 16, 240 కుటుంబాలు నివాసం ఉండబోతున్నాయని, గుడివాడ నియోజకవర్గంలోనే 13,140 మందికి ఇళ్ల పట్టాలిచ్చామని ప్రకటించారు. ప్రతి లబ్ధిదారునికి రూ.7లక్షల ఆస్తిని ఉచితంగా ఇచ్చామన్నారు. శుక్రవారం ఉదయం గుడివాడలోని మల్లాయపాలెం టిడ్కో లే అవుట్‌కు సిఎం జగన్ చేరుకున్నారు. ముఖ్యమంత్రికి మాజీ మంత్రి కొడాలి నాని, మంత్రి జోగిరమేష్, ఎంపీలు వల్లభనేని బాలశౌరి, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యేలు పేర్ని నాని, కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్ బాబు, వల్లభనేని వంశీ తదితరులు ఘనస్వాగతం పలికారు. మల్లాయపాలెం టిడ్కో లే అవుట్‌లోని టిడ్కో ఇళ్ల మధ్య నుంచి సిఎం రోడ్ షో కొనసాగింది. టిడ్కో గృహాలను సిఎం సందర్శించారు. అనంతరం టిడ్కో ఇళ్ల సముదాయంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..8,659 ఇళ్లకు అదనంగా జూలై 7న మరో 4,200 ఇళ్లు మంజూరు చేస్తామని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో 30.68 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17వేల జగనన్న కాలనీలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి లబ్దిదారునికి ఇచ్చిన ఇంటిస్థలం విలువ రూ.2లక్షల నుంచి రూ.10లక్షలు ఉంటుందన్నారు. గుడివాడలో పేదలకు చంద్రబాబు ఒక్క సెంటు స్థలం, ఇళ్లు కానీ ఇవ్వలేదని విమర్శించారు. చంద్రబాబు పేదల వ్యతిరేకి అని ధ్వజమెత్తారు. మూడుసార్లు సిఎం అయిన చంద్రబాబు టిడ్కో ఇళ్లు కట్టలేకపోయారని ఆరోపించారు. చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడు ఒక్క వర్గానికైనా మంచి చేశారా ? అని ప్రశ్నించారు. మరోసారి ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు తయారయ్యారని అన్నారు. మరోసారి ఛాన్స్ ఇవ్వాలంటున్న బాబు అప్పుడు ఏం చేశారు ? అని అడిగారు. ' మంచి చేశాను కాబట్టి ఓటు వేయండి అని అడగడం లేదు.' అన్నారు. ప్రజలకు మంచి చేసిన చరిత్రే బాబు దగ్గర లేదని సిఎం జగన్ మండిపడ్డారు. టిడ్కో ఇళ్ల కోసం చంద్రబాబు పేదల పేరుపై అప్పుగా రాశారని, పేదలు నెలకు రూ. 3 వేల చొప్పున 20 ఏళ్లు కట్టాలన్నారని చెప్పారని అన్నారు. ఈ ప్రభుత్వం 300 చ.అ ఇళ్లను రూపాయికే అందిస్తోందన్నారు. చంద్రబాబు తాను చేయని పని చేసినట్టుగా ప్రచారం చేసుకున్నారని సిఎం జగన్ ఆరోపించారు. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలిస్తే కోర్టుకు వెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. తాము సుప్రీం కోర్టు వరకూ వెళ్లి పోరాడి ఇళ్ల స్థలాలను ఇవ్వగలిగామని సిఎం జగన్ తెలిపారు. 16,601 కోట్ల రూపాయల ఖర్చు పెట్టి టిడ్కో ఇళ్లు ఇచ్చామన్నారు జగన్. టీడీపీ మాత్రం ఆ ఇళ్ల పేరుతో 3 లక్షల రూపాయలు ప్రజలపై భారం వేసిందని గుర్తు చేశారు. ఇది ఇరవై ఏళ్లు ఉండేలా చేసిందన్నారు. ఇందులో చంద్రబాబు చేసిందేంటని ప్రశ్నించారు. చంద్రబాబు గుమస్తాగిరి కూడా సరిగా చేయలేదని ఎద్దేవా చేశారు. గుడివాడలో పేదలకు చంద్రబాబు ఒక్క సెంటు స్థలం, ఇళ్లు కూడా ఇవ్వలేదన్నారు. టిడ్కో గృహ సముదాయంలో వైఎస్సార్ విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. మల్లాయపాలెం టిడ్కో లే అవుట్‌లోని టిడ్కో ఇళ్ల మధ్య నుంచి సీఎం రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోలో సీఎంకు అపూర్వ స్వాగతం పలికారు. దారిపొడవునా ప్రజలు పూల వర్షం కురిపించారు.

# ఏపీయే ముందంజ

(మొదటిపేజీ తరువాయి)

సామాజిక పెన్షన్లు ఆలస్యం కాలేదన్నారు. ఏపీ ఆర్థిక పరిస్థితిపై చంద్రబాబు, యనమల తలో మాట మాట్లాడుతున్నారని.. ఆర్థిక పరిస్థితిపై వారిద్దరితోనూ బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. పథకాలు ఇస్తే ఉచితాలు అంటున్నారని.. టీడీపీ ఇచ్చిన హామీలు ఊచితాలు కావా తమకంటే ఎక్కువ ఇస్తామని ఇప్పుడు చెబుతున్నారని మంత్రి పేర్కొన్నారు. పరిపాలన, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షంతో చర్చకు సిద్ధంగా ఉన్నామని, స్పష్టత ఉంటే చర్చకు రావాలని మంత్రి. బుగ్గన రాజేంద్రనాథ్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వాణిజ్య పన్నుల శాఖలో పలు సంస్కరణలు అమలు చేయడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని అన్నారు. శుక్రవారం విజయవాడ బీసెంట్ రోడ్డు సమీపంలోని సెంట్రల్ గ్రావిటీ బిల్డింగ్ మూడవ అంతస్తులో వాణిజ్య పన్నుల శాఖకు చెందిన ప్రాంతీయ జీఎస్టీ కార్యాలయాన్ని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. వేదాశీర్వచనాలతో పండితులు పూర్ణకుంభంతో మంత్రిని కార్యాలయంలోకి ఆహ్వానించారు. అనంతరం ఆఫీస్ లోని ప్రతి అధికారి రూమ్ ను మంత్రి స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. పెండింగ్ కేసులు త్వరిగతిన పరిష్కరించేందుకు లీగల్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. తద్వారా పెండింగ్ లో ఉన్న పన్నుల ఆదాయాలు వసూలు అవడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఆదాయం జమ అవుతుందన్నారు. 202223లో పన్ను ఆదాయం రూ.28,103 కోట్ల వసూలు అయితే 202122లో రూ.23,386 కోట్లు వసూలు అయ్యాయన్నారు. గతేడాదితో పోలిస్తే 25 శాతం పెరుగుదల ఉందన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ఇది అధికమన్నారు. కేంద్ర జీఎస్టీ (సీజీఎస్టీ), రాష్ట్ర జీఎస్టీ (ఎస్ జీఎస్టీ) కి కేటాయించిన డీలర్ల పరంగా వచ్చిన పన్ను వసూళ్లను పరిశీలిస్తే కేంద్ర జీఎస్టీ ద్వారా వచ్చిన పన్ను ఆదాయం 21.36 శాతం ఉంటే రాష్ట్ర జీఎస్టీ ద్వారా వచ్చిన వసూళ్లు 25.23 శాతంగా ఉందన్నారు. అంటే కేంద్ర జీఎస్టీతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ లో 4 శాతం మేర అదనంగా పన్నువసూలు అయిందని మంత్రి గణాంకాలతో సహా వివరించారు. దేశవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో కర్ణాటక రాష్ట్రం మొదటిస్థానంలో, ఏపీ మూడో స్థానంలో ఉండగా సెంట్రల్ జీఎస్టీ కంటే స్టేట్ జీఎస్టీ వసూళ్ల విషయంలో 4 శాతంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉండటం గర్వించాల్సిన విషయమన్నారు. రాష్ట్ర ఆదాయం, పన్నుల వసూళ్లు, పాలన విషయంలో కొందరు చేస్తున్న విమర్శలు అవాస్తవమన్నారు. ఏటా సగటున రూ.11,000 కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం సంక్షేమాన్ని ఆపలేదన్నారు. ప్రతి నెలా ఠంఛన్‌గా 1వ తేదీనే సామాజిక పింఛన్ లు అందించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. పరిపాలన,అభివృద్ధి విషయంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో, భక్తిభావంతో పని చేస్తుందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. ఈ సందర్భంగా వాణిజ్య శాఖలో మెరుగైన పనితీరు కనబర్చిన అధికారులను మంత్రి అభినందించారు. కార్యక్రమంలో స్టేట్ ట్యాక్స్ చీఫ్ కమిషనర్ ఎం.గిరిజా శంకర్, కమిషనర్ రవిశంకర్, అడిషనల్ కమిషనర్ ఎస్.ఈ.కృష్ణ మోహన్ రెడ్డి, కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా తిరుగుబాటు మొదలైంది

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. ప్రజల ఇళ్లపైనా ఈ రాక్షసులు పడతారు అని నేను చెపితే ముందుగా అంతా నమ్మలేదనికానీ ఇప్పుడు రాష్ట్రంలో అదే జరుగుతుంది కదా అని చెప్పారు. విశాఖలో జరిగిన వైసీపీ ఎంపి కుటుంబ సభ్యుల కిడ్నాప్ వైజాగ్‌లో నేటి పరిస్థితులకు ఒక ఉదాహరణ అని చంద్రబాబు నాయుడు అన్నారు. హుద్ హుద్‌ను సైతం తట్టుకున్న విశాఖనేడు అక్రమార్కులకు విలవిల్లాడుతుందని అన్నారు. రాష్ట్రంలో వ్యక్తులను, ప్రజలను భయపెట్టి జగన్ ఇంతకాలం పాలన చేశాడని చంద్రబాబు అన్నారు. అయితే ఇప్పటి వరకు జనం అన్నీ భరించారని ఇప్పుడు ఎదురుతిరుగుతున్నారు. తిరుగుబాటు మొదలైంది అన్నారు. ఇక రానున్న రోజుల్లో వైసీపీని రాష్ట్రం నుంచి తరిమేయడమే మిగిలింది అన్నారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు, నియంత కిమ్ జంగ్ సోదరుడిలా రాష్ట్రంలో సిఎం జగన్ వ్యవహరిస్తున్నారని చంద్రబాబు అన్నారు. పులివెందులలో జగన్ భయపెట్టి గెలుస్తున్నారని కానీ కుప్పంలో ప్రజల అభిమానంతో తాను గెలుస్తున్నానని అన్నారు. కుప్పంలో నేడు అన్ని అభివృద్ధి పనులు నిలిపివేసింది వాస్తవం కాదా అని చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. దెబ్బతిన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టాల్సిన బాధ్యత సీనియర్ నేతగా తనకు ఉందని చంద్రబాబు చెప్పారు. 4 దశాబ్దాలుగా నన్ను ప్రజలు ఆదరిస్తున్నారురాష్ట్రాన్ని గాడిన పెట్టి వారి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. అందరిలా భయపడి నేను రాష్ట్రాన్ని వదిలేస్తేరాష్ట్రం పూర్తిగా నాశనం అవుతుందనిఅలాంటి పరిస్థితి వస్తే ఎక్కువ బాధపడేది తానే అని చంద్రబాబు నాయుడు అన్నారు.రాష్ట్రంలో ప్రజల స్థితిగతులు చూసి మహానాడులో మేనిఫెస్టో విడుదల చేశాం అని చెప్పారు. పేదలను ధనికులను చేయడం అనేది తన సంకల్పం అని వివరించారు. దానిపైనా విమర్శలు చేస్తున్నారనిగతంలో హైదరాబాద్ లో చేసిన అభివృద్ధితో అక్కడ పరిస్థితులు మారలేదాఇదీ కూడా అలాగే సాకారం చేస్తానని చెప్పారు. అప్పులు చేసుకుంటూ పోవడం గొప్పవిషయం కాదనిసంపద సృష్టించిదాన్ని పేదలకు పంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. నేడు రాష్ట్రంలో ప్రభుత్వ ఆదాయం ఎందుకు పడిపోయిందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణకు ఎపి మధ్య ఆదాయాల్లో వ్యత్యాసం రూ. 40 వేల కోట్లు ఉందనిటీడీపీ ప్రభుత్వం ఉండి ఉంటే ఈ నష్టం ఉండేది కాదు అన్నారు. ఇలా వచ్చిన సొమ్ముతో సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చని చెప్పారు. 2014 తరువాత 5 ఏళ్లలోనే ఎంతో అభివృద్ధి చేశామనిమధ్యలో ఓటమిలేకుండా తెలుగు దేశం గెలిచి ఉంటే రాష్ట్రం ఎక్కడ ఉండేదో ఊహించండి అని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యాసలో పడి పార్టీకి ప్రాధాన్యం ఇవ్వకపోవడం అనేది వాస్తవమేననిదీని వల్ల కూడా నష్టం జరిగిందని చంద్రబాబు చెప్పారు. పవన్ కళ్యాణ పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు తీవ్ర అభ్యంతరకరం అని చంద్రబాబు నాయుడు అన్నారు. నిత్యం బూతులు తిట్టడం, ఎదురు దాడి చేయడమే వైసీపీ నేతలు, మంత్రులు పనిగా పెట్టుకున్నారని మీడియాతో చిట్ చాట్ లో చంద్రబాబు నాయుడు అభిప్రాయ పడ్డారు.

# ఆర్థికస్థితిపై చర్చకు ఎప్పుడూ సిద్ధమే

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక పరిస్థితిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. టీడీపీ హయాంలో పెట్టుబడులు, పరిశ్రమల రాకతో ఆదాయం సమకూరితే, ప్రస్తుతం అప్పులపైనే ఆధారపడిన పరిస్థితి అన్నారు. నాడు విభజన సమస్యలు వెంటాడుతున్నప్పటికీ ఐదేళ్లలో చేసిన అప్పు రూ.1.86 లక్షల కోట్లు మాత్రమే అని.. నేడు జగన్ రెడ్డి నాలుగేళ్లలో చేసిన అప్పు రూ. 7 లక్షల కోట్లని చెప్పుకొచ్చారు. రోజూ ఆర్బీఐ ముందు అప్పుల కోసం మోకరిల్లి రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారన్నారు. మద్యం అమ్మకాలను కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకున్న దిక్కుమాలిన పరిస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారని మండిపడ్డారు. వైసీపీ నాయకుల ఆదాయం 200 రెట్లు పెరుగుతూ ఉంటే రాష్ట్ర ప్రజల ఆదాయం మాత్రం తరుగుతూ ఉందన్నారు. రాష్ట్రంలో సహజ వనరులు లూటీ అవుతున్నాయని.. పరిశ్రమలు జగన్ రెడ్డి అనుచరులకు, ఆయన బంధువులు, కుటుంబ సభ్యులపరం అవుతున్నాయన్నారు. ఏ రాష్ట్రానికైన ఆర్థిక క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమని.. కానీ, జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ అనే మాటకు అర్థం కూడా తెలియదని యనమల రామకృష్ణుడు వ్యాఖ్యలు చేశారు.

# పుతిన్‌తో యూఏఈ అధ్యక్షుడు అల్-నహ్యాన్ భేటీ

మాస్కో : రష్యాలోని సెయింట్ పీటర్స్బర్గ్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్-నహ్యాన్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యూఏఈతో రష్యా సంబంధాలను పుతిన్ కొనియాడారు. ఆర్థిక శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పుతిన్ మాట్లాడారు. 'రష్యాకు ఎమిరేట్ కీలక భాగస్వామి' అని చెప్పారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో బందీలను మార్చుకునేందుకు యూఏఈ చూపిన చొరవను పుతిన్ అభినందించారు. మరోవైపు ఉక్రెయిన్తో సమస్య పరిష్కారానికి అల్-నహ్యాన్ అనుకూలంగా ఉన్నట్లు యూఏఈ అధికార వార్తా సంస్థ డబ్ల్యూఏఎం వెల్లడించింది. వ్యూహాత్మక భాగస్వామంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు తెలిపింది. ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్, రష్యా యుద్ధం మొదలైన తర్వాత మాస్కోకు నేరుగా విమానాలు నడిపిన ఏకైక దేశం యూఏఈ. ఈ నేపథ్యంలో ఈ రెండు దేశాధినేతల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

# శాంతి భద్రతలు భేష్

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చారు. ఆడిటర్, ఎంపీ భార్య, కుమారుడిని కిడ్నాప్ చేసినట్టు సమాచారం వచ్చింది. రిషికొండలో బాధితులు ఉన్నట్టు ట్రేస్ చేశాం. పోలీసులకు సమాచారం వచ్చినట్టు నిందితులకు తెలిసింది. ఎంపీ కొడుకు, భార్య, మరో వ్యక్తిని తీసుకుని మళ్లీ పారిపోయేందుకు నిందితులు ప్రయత్నించారు. పద్మనాభపురం వరకూ వెళ్లి అక్కడ బాధితులను వదిలి పారిపోయారు. డబ్బు కోసమే ముందుగా ఎంపీ కుమారుడిని కిడ్నాప్ చేశారు. కుమారుడితో ఫోన్ చేయించి తల్లిని రప్పించారు. గంటల వ్యవధితోనే కిడ్నాపర్లను పట్టుకున్నాం. కిడ్నాపర్లు రూ.కోటి 75లక్షలు తీసుకున్నారు. ఇప్పటి వరకు రూ.85లక్షలు రికవరీ చేశాం. కత్తితో చంపేస్తామని కిడ్నాపర్లు బెదిరించారు. నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేస్తాం. ఇవాళ నిందితులను కోర్టులో హాజరుపరుస్తాం. రాష్ట్రంలో క్రైమ్ రేటు పెరిగిందనడం సరికాదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్టంగానే ఉన్నాయి. రౌడీషీటర్లు లేకుండా విశాఖ ప్రశాంతంగా ఉంది. పోలీసులు అలర్ట్గా ఉన్నారు కాబట్టే గంటల వ్యవధిలోనే కిడ్నాపర్లను పట్టుకోగలిగాం. భూకబ్జాల కేసులు తక్కువ నమోదవుతున్నాయి. గంజాయి పంటలను రెండు సంవత్సరాల నుండి ధ్వంసం చేస్తున్నాం. గంజాయి అమ్మేవాళ్లపై పీడీ యాక్టు పెడుతున్నాం. ఒరిస్సా నుండి గంజాయి వస్తోంది.. మన రాష్ట్రంలో గంజాయి సాగు లేదు. నిందితులకు వేగంగా శిక్షలు పడుతున్నాయి అని వెల్లడించారు.

# పుంజుకుంటున్న నిర్మాణరంగం

(మొదటిపేజీ తరువాయి)

విశాఖ నగరం రాష్ట్రానికి భవిష్యత్తుగా మారిపోతుందని అమర్నాథ్ తెలిపారు. నిర్మాణ రంగంలో రానున్న రెండు సంవత్సరాలలో 1.2 ట్రిలియన్ డాలర్లు వెచ్చించనున్నారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఇందులో 250 సెక్టర్లు ముడిపడి ఉన్నాయని వెల్లడించారు. నిర్మాణరంగంలో సాంకేతికత ట్రాన్స్‌ఫార్మింగ్ అవుతోందని 2000 కోట్లు పెట్టుబడితో నిర్మాణం చేపడుతున్న ఒక సంస్థ కేవలం 600 మంది కార్మికులను మాత్రమే వినియోగించుకుంది అంటే సాంకేతిక పరిజ్ఞానం ఏ మేరకు పెరిగిందో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఆయా పరిశ్రమలకు అవసరమైన స్కిల్డ్ లేబర్ ను అందుబాటులోకి తెచ్చేందుకు 192 స్కిల్ హబ్బులను ఏర్పాటు చేశామని అమర్నాథ్ ప్రకటించారు. కాంట్రాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులను వీలైనంత త్వరగా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అమర్నాథ్ వివరించారు. ఈ కార్యక్రమంలో బిఎఐ చైర్మన్ కే వెంకటేశ్వర్లు, బిఎఐ ఏపీ చైర్మన్ బి. రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# సినిమాలో హీరో.. రాజకీయాల్లో జీరో

- పవన్ కళ్యాణ్‌పై మంత్రి అంబటి విమర్శలు

రాజమండ్రి, జూన్ 16 (మనం న్యూస్): సినిమాలో హీరో.. రాజకీయాల్లో జీరో అంటూ పవన్ కళ్యాణ్‌పై జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై వారాహి యాత్రలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విమర్శలు చేస్తున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పవన్‌కు హీరోగా మంచి ఇమేజ్ ఉందన్నారు. సినిమాల్లో హీరోగా ఉండి రాజకీయాల్లో హీరో అవుతారని నిరూపించిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. హీరోగా ఉండి రాజకీయాల్లో కామెడీ నటుడు అవుతారని నిరూపించిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అంటూ యెద్దేవా చేశారు. వైసీపీని ప్రశ్నించటానికి మాత్రమే పుట్టిన పార్టీ జనసేన అని అన్నారు. పవన్ కళ్యాణ్ ధ్యేయం ముఖ్యమంత్రి కావటమా? లేక.. అసెంబ్లీలోకి అడుగుపెట్టడమా ? అని ప్రశ్నించారు. 175 స్థానాల్లో పోటీ చేస్తారా అనేది పవన్ కళ్యాణ్ స్పష్టం చేయాలని మంత్రి డిమాండ్ చేశారు.

# చదువుల్లో ప్రోత్సహించడం కోసమే జగనన్న ఆణిముత్యాలు

- కొనలేనిది చదువు
- శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి




కురబలకోట, జూన్ 16, మనం న్యూస్ : విద్యార్థులను చదువుల్లో మరింత ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని స్థానిక శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి పేర్కొన్నారు. నియోజక వర్గంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం కింద నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. వారికి మెడల్స్, మెరిట్ సర్టిఫి కెట్లు బహూకరించారు. వారి తల్లిదండ్రులను, ప్రధానోపాధ్యా యులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమన్నారు. విద్యారంగంలో పలు సంస్కరణలను అమలు చేస్తున్న ప్రభుత్వం.. విద్యలో నాణ్యత, విద్యార్థుల్లో నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ ఆణిముత్యాల వేడుక నిర్వహిస్తోందన్నారు. సరస్వతీ యోగం కలిగితే లక్ష్మీయోగం, రాజయోగం సిద్ధిస్తాయన్నారు. దేశంలో భవిష్యత్తు అంతా యువతదే నన్నారు. బాగా చదువుకుని అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాదన్నారు. కొందరు వృద్ధిలోకి రాకపోవడానికి వారి మానసిక రుగ్మత లే ప్రధాన కారణమన్నారు. పట్టుదల, ఆత్మవిశ్వాసం, సమయస్ఫూర్తి, తెలివితేటలు, కార్యదీక్ష కలిగి ఉండాలన్నారు. పోటీ ప్రపంచంలో 95 శాతం మార్కులు సాధించాలని లక్ష్యంగా విద్యను అభ్యసించాలన్నారు. ఉన్నత స్థానాల్లో ఉన్న ఎందరో ఒకప్పుడు సర్కారు పాఠశాలల్లో చదివిన వారేనని స్పష్టం చేశారు. గతంలో తాము చదువుకునే రోజుల్లో సరైన సౌకర్యాలు లేవన్నారు.

కానీ నేడు జగనన్న ప్రభుత్వంలో నాడు నేడుతో పాఠశాలల భవనాల అభివృద్ధితో పాటు అమ్మఒడి, గోరు ముద్ద, విద్యాకానుక, వసతిదీవెన, విద్యాదీవెన ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తూ, క్వాలిఫైడ్ టీచర్లతో ప్రభుత్వ విద్యావ్యవస్థను పూర్తిగా బలోపేతం చేశారన్నారు. నేటి బాలలే రేపటి పౌరులన్నారు. మొబైల్, టీవీలకు అతుక్కోకుండా టీచర్లు చెప్పిన అంశాలను శ్రద్ధగా విని, మంచి జ్ఞానాన్ని సంపాదించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్కూల్లో ఉపాధ్యాయులు మంద లిస్తే, వివాదాలకు దిగకుండా వారిని అర్థం చేసుకుని, పిల్లల బంగారు భవిష్యత్తుకు సహకరించాలన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థినీ, విద్యా ర్థులను అభినందించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. జడ్పిటిసి బైసాని జ్యోతి, బైసాని చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధినేత నారాను కలిసిన ఆర్జే వెంకటేష్



మదనపల్లి, జూన్ 16, మనం న్యూస్ : కుప్పం నియోజక వర్గంలో పర్యటిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారిని కలసిన అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ ప్రధాన కార్యదర్శి యాదగిరి దొరస్వామి నాయుడు మహిళా ప్రధాన కార్యదర్శి విజ యమ్మ రాష్ట్ర రైతు కార్య నిర్వాహ కార్యదర్శి బాలు స్వామి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు రజక సాధికారిక నాయకులు శ్రీనివాసులు ఎస్టీ సెల్ మదనపల్లి అధ్యక్షులు గోపాలు నాయక్ తదితరులు చంద్రబాబునాయుడు గారిని కాలువలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో అష్టలక్ష్మి బిందె విరాళం



కాణిపాకం, జూన్ 16, మనం న్యూస్ : శ్రీ స్వామివారికి వెండి అష్టలక్ష్మి బిందె విరాళం సుమారు బరువు 2 కిలోల 400 గ్రాములు, సుమారు విలువ – 2,00,000 రూపాయలు, దాత – కంభంపాటి జయరాం, గచ్చిబౌలి, హైదరాబాద్ వాస్తవ్యులు, వీరికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈవో రవీంద్రబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు ఉన్నారు.

## ఉత్తమ మార్కుల విద్యార్థులకు బహుమతులు కార్యక్రమంలో ఎమ్మెల్సీ



కుప్పం, జూన్ 16, మనం న్యూస్: కుప్పం నియోజకవర్గం నాలు గు మండలాలలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో ఫస్ట్, సెకండ్, థర్డ్, వివిధ క్లాసుల్లో ఉత్తమ మార్కుల సంపాదించిన వారికి జిల్లా ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ చేతుల మీదుగా వారికి ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ఆణిముత్యాలు కార్యక్ర మంలో భాగంగా బహుమతులు కానుకలు అందిస్తున్న , ఎమ్మెల్సీ మాట్లాడుతూ భవిష్యత్తులో మీరు ఇంకా ఎన్నో విజయాలు సాధిం చాలని మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంకి మంచి పేరు తేవాలని తెలియ జేశారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుదీర్ జడ్పిటిసి శరవణన, ఎంపీపీ అశ్విని, టౌన్ బ్యాంక్ చైర్మన్ భాగ్యరాజ్ , ఎంఈ ఓ ఎంపీడీవో ,వైస్ ఎంపీపీ ,వివిధ గ్రామ పంచాయతీ సర్పం చ్లు,హెడ్ మాస్టర్లు, టీచర్లు మరియు తదితరులు పాల్గొన్నారు, ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సంపాదించిన వారికి శుభా కాంక్షలు తెలియజేశారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ సీఎం నారా



కుప్పం, జూన్ 16, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ బాబు నగర్ దళిత కార్యకర్త కదిరేష్ మృతికి సంతాపం తెలియజేసి పార్థివ దేహానికి నివాళులర్పించి నిరుపేద కుటుంబానికి 2 లక్షల పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు నాయకులు పాల్గొన్నారు.



# జిల్లా సమైక్య ద్వారా ఉత్పత్తి అయ్యే చిరుధాన్యాలకు విదేశాలలో కూడా ఉన్నది



- జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్

చిత్తూరు, జూన్ 16, మనం న్యూస్ : అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంలో చిత్తూరు జిల్లా మహిళా సమాఖ్య ద్వారా తయారుకాబడిన పలు చిరు దాన్యాల ఉత్పత్తులకు విదేశాలలో కూడా మంచి మార్కెట్ లభించడం ఎంతో గర్వకారణమని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ అన్నారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నడుపబడుతున్న చిత్తూరు జిల్లా మహిళా సమాఖ్య సంఘ సభ్యులు చిరుధాన్యాలతో తయారుచేసిన పలురకాల తినుబండారాల ఉత్పత్తులను అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రానికి ఎగుమతి చేస్తున్న సందర్భంగా డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి. డి.ఎం.కె. తులసి ఆధ్వర్యంలో జిల్లా మహిళాసమాఖ్య సభ్యులు శుక్రవారం కలెక్టర్ కార్యలయం లోని చాంబర్ లో కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఆయన చేతుల మీదుగాఉత్పత్తులను విదేశీ మార్కెట్ లోకి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ చిత్తూరు జిల్లా మహిళాసమాఖ్య స్వయం సమృద్ధి సాధిస్తూ.. ఆర్థిక వనరులను సొంతంగా సమకూర్చు కోవడం అభినంద నీయమని పేర్కొన్నారు. ఈ ఎగుమతి ఆర్డర్ ఎగుమతి సరఫరా కొరకు పలురకాల చిరుధాన్యాలతో తయారుచేసిన రాగమురుకులు, సజ్జచెక్కలు, సజ్జ అరిసెలు, కొఱ్ఱలడ్డు, రాగి లడ్డు, జొన్న లడ్డు, సజ్జలతో చేసిన బూరెలు, జొన్న మిక్చర్ వంటి పలురకాల తినుబండారాలను స్వయం సహాయక సంఘ మహిళలు తయారుచేయడం జరిగింది. ఉత్పత్తుల మన్నిక ఎక్కువకాలం ఉండడం కొరకు మంచి ప్యాకింగ్ మెళకువలు పాటించ డం ద్వారా వాటి క్వాలిటీ పెంచడం జరిగిందని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. మొట్టమొదటి ఎగుమతి ఆర్డర్ జిల్లా కలెక్టర్ ద్వారా మార్కెట్ లోకి ప్రవేశపెట్టడం తమకు చాల సంతోషంగా ఉందని స్వయం సహాయక సంఘ మహిళలు అభిప్రాయం వ్యక్తం చేసారు. విదేశాలలో మంచి గిరాకీ ఉన్న మన చిరుదాన్యాల ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించడం కొరకు తగినన్ని ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరిగిం దని ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి అన్నారు. ఈ కార్యక్రమంలో జె.డి. ఎం. సరితా రెడ్డి, జిల్లా సమాఖ్య సభ్యులు నూర్జహాన్, సెల్వీ, లోకేశ్వరి, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

## పాలేటమ్మ దేవతకు కిరీటం అలంకరణ



బుచ్చినాయుడు కండ్రిగ, జూన్ 16, మనం న్యూస్ : మండలంలోని పెద్దపాలవేడు గ్రామంలో కొలువైన పాలేటమ్మ దేవతకు వెండి కిరీటాన్ని అలంకరణ చేయడంతో గ్రామంలో సందడి నెలకొంది. గ్రామానికి చెందిన పింగాణీ రామస్వామి రెడ్డి, సుశీలమ్మ కుటుంబం సుమారు రూ.1.5 లక్షలు వ్యయంతో కిరీటాన్ని తయారు చేయించి అమ్మవారికి శుక్రవారం శాస్త్రోక్త శీగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో తమ కుటుంబం బాగుందని, పర్వదినాలలో ప్రత్యేక అలంకరణ వస్తువులు అందజేయాలనే ఉద్దేశంతో కిరీటం తయారు చేయించామన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో వెంకటకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, కాశీబాబు, విజయనాయుడు, వెంకటాచలం, వెంకట కృష్ణయ్య, శేఖర్, శ్రీనివాసులు, సుబ్బయ్య, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద సహాయ చర్యల్లో తిరుపతి నగరపాలక సంస్థ తోడ్పాటు



తిరుపతి కార్పొరేషన్, జూన్ 16, మనం న్యూస్ : తిరుపతి శ్రీగోవింధరాజస్వామి ఉత్తర మాడా వీధిలోని లావణ్య ఫోటో ఫ్రేమ్స్ షాపులో శుక్రవారం జరిగిన భారీ అగ్ని ప్రమాధంలో అగ్నిమాపక సిబ్బందికి తోడ్పాటుగా తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశాలపై వాటర్ ట్యాంకులను సమ కూర్చడం, అగ్ని కీలలు మిగతా ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు తీసుకునే విషయంలో సహాయమందిచినట్లు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, శ్రీనాధ్ రెడ్డిలు తెలిపారు. అగ్నిప్రమాధం జరిగిన వెంటనే ప్రమాధ ప్రాంతానికి వచ్చిన తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత సహాయక సిబ్బందికి తోడ్పాటును అందించా లని సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా టిటిడి ఇఓ ధర్మారెడ్డి, జేయిఓ వీరబ్రహ్మం సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించడం జరిగింది. అగ్నిమాపక సిబ్బందికి అవస రమైన నీరును మునిసిపల్ కార్పొరేషన్ ట్యాంకర్లు సుమారు 20 వరకు వెను వెంటనే తెప్పించి అందించడం జరిగింది. మరో 10 ట్యాంకర్ల వరకు నీటిని సిద్దంగా వుంచడం జరిగింది. అదేవిధంగా ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బంది కూడా సహాయ చర్యల్లో పాల్గొనడం జరిగింది.

# రోడ్లపై వ్యర్థాలు వేస్తే చర్యలు తప్పవు

- కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, జూన్ 16, మనం న్యూస్ : రోడ్లపై భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్తా చెదారం లేకుండా చూడాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అధికారులనుద్దెసించి తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి నగరంలోని 34, 35 డివిజన్లలో శుక్రవారం ఉదయం కమిషన్ హరిత పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులకు కమిషనర్ హరిత సూచనలు చేస్తూ రోడ్లపై ఇసుక, రాళ్ళు నిల్వ చేస్తున్న భవన యజమానులకు చెప్పి వాటిని తొలగించాలన్నారు. భవన నిర్మాణాలు పూర్తి అయిన కూడా రోడ్లపైనే నిర్మాణ వ్యర్థాలను వదిలేసే వారికి జరిమానాలు విధించాలన్నారు. ఉపయోగంలో లేని ఓపెన్ సైడ్ కాలువల్లో వ్యర్థాలు వేస్తున్నందు వల్ల వాటిని క్లోజ్ చేయిం చాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. భవాని నగర్లో పర్యటిస్తూ కొన్ని ప్రాంతాల్లోని టిఫెన్ సెంటర్లను కమిషనర్ హరిత తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని నిర్వహకులకు సూచనలు చేసారు. అదేవిధంగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణకు ఆదేశాలు జారీ చేస్తూ ప్లాస్టిక్ వాడుతున్న షాపులకు జరిమా నాలు విదించాలన్నారు. కొన్ని చోట్ల షాపుల వాళ్ళు రోడ్డుపైకి వచ్చేలా పందిళ్ళు వేసుకోవడాన్ని గమనించిన కమిషనర్ హరిత స్పందిస్తూ వాటిని తొలగించాలని ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఒక షాపు ముందు తాగి పడేసిన గ్లాసులు, జ్యూస్ ప్యాకెట్లని రోడ్డుపైనే వేయడం తగదని ఆ షాపు నిర్వహకుడిని మందలిస్తూ వ్యర్థాలకు బకెట్లు వాడాలని, షాపు పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. భవాని నగర్ ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజి సమస్యల పరిష్కారానికి ఇంజనీరింగ్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని చోట్ల డ్రైన్లలో వ్యర్థాలు ఎక్కువగా వున్నాయని గమనించి ఆయా డ్రైన్లను వెంటనే శుభ్రం చేయించాలన్నారు. టిటిడి అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ కు ఆనుకొని భవానినగర్లో వెలుతున్న అతి పెద్ద ఓపెన్ డ్రైన్ ను పరిశీలిస్తూ, ఇక్కడ చెత్త వేయకుండా చూడాలని, డ్రైన్లో ఎక్కడగాని చెత్త నిల్వ వుండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తు వుండాలని అధికారులకు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. ఈ క్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ కోసం నిర్మిస్తున్న భవన నిర్మాణా లను కమిషనర్ హరిత పరిశీలిస్తూ పనులను వేగవంతం చేసి సకాలం లో భవన నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలని ఎస్.ఈ మోహన్‌కు సూచనలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, డిప్యూటీ సిటి ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, డిఈ గోమతి, శానిటరి సూపర్ వైజర్ చెంచెయ్య, వార్డు నాయకులు దినేష్ రాయల్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యనందించడమే లక్ష్యం

- ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణయ్య





బుచ్చినాయుడు కండ్రిగ, జూన్ 16, మనం న్యూస్: బుచ్చి నాయుడు కండ్రిగలో తొలిసారిగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ప్రారంభించారు. ఎంపిసి, బైపిసి గ్రూపులు ప్రారంభిం చారు. ప్రస్తుతం అడ్మిషన్స్ జరుగున్నాయి. ప్రభుత్వం అందించే ఉచిత పథకాలు విద్యార్థినులకు అందనున్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రమణయ్య కళాశాల కు సంబందించిన వివరాలను. తరగతుల నిర్వహణ పై శుక్రవారం వివరించారు.ఇరవై ఇరవై ఐదు మంది బలికలు చేరారని ఇంకా దరఖాస్తు లు వచ్చాయని తెలిపారు. వీరికి ప్రస్తుతం బాలికల వసతి గృహం లో వసతి ఏర్పాటు చేశామని 80మంది అడ్మిషన్ కాగానే ప్రత్యేక వసతి గృహం ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే అధిములం అనుమతి ఇచ్చారని తెలిపారు. ఫీజు లేకుండా ఒత్తిడి లేకుండా చదువు కునే అవకాశం ఉందన్నారు. కంప్యూటర్ లేబ్ గ్రంధాలయం, డిజిటల్ క్లాస్ రూమ్స్ ఉన్నాయని అన్నారు. చేరిన ప్రతి విద్యార్థిని ఉత్తమ ఫలితాలను అందుకునే విధంగా క్రమశిక్షణ తో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గణితం పద్మజ, రగువీర్ పిజిక్స్, వరలక్ష్మి బాటని, సురేంద్ర కెమిస్త్రి, రవీంద్ర నాయక్ ఇంగ్లిష్, షమ్మయ్య తెలుగు మార్టిన్ జువాలజి కి పాఠాలు చెబుతారని విరంతా ఎంఏ బిఈడిలు చేసిన ఉన్నత విద్యావంతులు అన్నారు.

# నోటీస్ ఇవ్వకుండా సుమోటోగా ఓటర్లను తొలగించవద్దు







- నోటీస్ ఇచ్చి మాత్రమే తదుపరి చర్యలు తీసుకోవాలి
- ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా బిఎల్ఓ లు గృహ సందర్శన చేసి ఓటర్ వివరాలు సక్రమంగా సేకరించాలి
- ఈ ఆర్ ఓ ల పర్యవేక్షణ ఉండాలి:జెసి డికే బాలాజీ

తిరుపతి, జూన్ 16, మనం న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ముఖేష్ కుమార్ మీనా అమరావతి నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటరు జాబితాలో మార్పులు చేర్పులపై, పెండింగ్ ఎన్నికల అంశాలు, నూతన ఓటర్ల నమోదు, గూడు లేని హోం లెస్ ఓటర్లను, వల్నరబుల్ కమ్యూనిటీ ఓటర్ల నమోదు తదితర అంశాలపై సమీక్షించి రానున్న సార్వత్రిక ఎన్నికల లో అనుసరించాల్సిన విధివిధానాలపై దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నుండి జేసీ డి కే బాలాజీ, కలెక్టరేట్ నుండి డిఆర్ఓ సంబంధిత ఈ ఆర్ ఓ లు అధికారులు హాజరయ్యారు.శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల అధికారులతో, సంబంధిత ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, మునిసిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ సుమోటోగా ఓటర్లను తొలగించ రాదని, నోటీస్ ఇచ్చిన తర్వాత సరిచూసుకుని మాత్రమే తదుపరి చర్యలు తీసుకోవాలని, నూతన ఓటర్ల నమోదు, గూడు లేని హోం లెస్ ఓటర్లను, వల్నరబుల్ కమ్యూనిటీ ఓటర్ల నమోదు జరగాలని సూచించారు. బిఎల్ఓలు గృహ సందర్శన చేసి జెండర్, ఈపి నిష్పత్తి వివరాలు సక్రమంగా సేకరణ జరగాలని ఈఆర్ఓ లు పర్యవేక్షించాలని అన్నారు. ఓటర్ల చేరికలు 4 శాతం అంతకన్నా ఎక్కువ ఉంటే వాటిని, ఓటరు జాబితా నుండి తొలగింపు వంటివి 2 శాతం అంతకంటే ఎక్కువ ఉంటే జాగ్రత్తగా ఈ ఆర్ ఓ లు పరిశీలించాలని అన్నారు. నోటీస్ సంబంధిత ఓటరుకు ముందు పంపకుండా ఎంక్వైరీ చేపట్టరాదని సూచించారు. ఒకే ఇంటి నంబర్ మీద అడ్రస్ లో 10 మంది కన్నా ఎక్కువ ఓటర్లు నమోదు ఉంటే గృహ సందర్శనలో వెరిఫై చేయాలని అన్నారు. లింగ నిష్పత్తి 1020 మించి ఉన్న వాటిని జాగ్రత్తగా పరిశీలించాలని ఈ ఆర్ ఓ లు జాగ్రత్తగా పర్యవేక్షించాలని తెలిపారు. పెండింగ్ క్లైమ్స్, అబ్జెక్షన్స్ పై దృష్టి సారించి పరిష్కరించే దిశలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిఈఓ గారి విసి అనంతరం జెసి సంబంధిత అధికారులతో సమీక్ష చేస్తూ ఇప్పుడు ఎస్ ఎస్ ఆర్ 2024 ప్రి రివిజన్ ప్రాసెస్ ప్రారంభం అయిందని దీనిపై బి ఎల్ ఓ లు వారి పరిధిలోని గృహ సందర్శన చేసి ఓటర్ల వివరాలు సక్రమంగా సేకరణ చేయాలని సూచించారు. బిఎల్ఓ లు గృహ సందర్శన చేసినప్పుడు జెండర్,ఈపి నిష్పత్తి వివరాలు, 10 మంది కన్నా ఎక్కువ మంది ఓటర్లు ఒకే అడ్రస్ లో ఉన్నవాటిని వెరిఫై చేయాలని, సక్రమంగా వివరాల సేకరణ జరగాలని ఈఆర్ఓ లు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని అన్నారు. ఈపీ నిష్పత్తి జిల్లాలో 714 ఉండాలని వివరాలను సక్రమంగా సేకరించాలని సూచించారు.5జనవరి 2023 నాటికి ప్రచురించబడిన ఓటర్ల తుది జాబితా మేరకు జిల్లాలో 53585 మంది యువ ఓటర్లు ఉన్నారని ఉన్న సమాచారం మేరకు18 సం. లు నిండిన యువతను అందరినీ ఓటరు గా నమోదుకు, విభిన్న ప్రతిభావంతులైన ఓటర్ల నమోదుకు, ట్రాన్స్ జెండర్లను నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గూడులేని, వసతిలేని ఓటర్ల వివరాలు సేకరించి వారిని కూడా నమోదు చేయాలని సూచించారు. లింగ నిష్పత్తి 1039గా ఉన్న నేపథ్యంలో వివరాలు గృహ సందర్శనలో సక్రమంగా తెలుసుకుని అప్డేట్ చేయాలని అన్నారు. సుమో టోగా ఓటర్లను తొలగించ రాదని, నోటీస్ ఇచ్చిన తర్వాత సరి చూసుకుని మాత్రమే తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ఓలు కనక నరస రెడ్డి, శ్రీనివాసులు, కిరణ్ కుమార్, రామారావు, ఏఈఆర్ఓలు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూమనని మర్యాదపూర్వకంగా కలిసిన వీసీ భారతి

- భారతిని అభినందించిన భూమన



తిరుపతి, జూన్ 16, మనం న్యూస్: తిరుపతి మహిళా విశ్వ విద్యాలయ వీసీగా నియమితులైన సందర్భంగా డి భారతి... శుక్రవారం సాయంత్రం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డిని పద్మావతి పురం లోని భూమన నివాసం వద్ద గౌరవ పూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యం వీసీ భారతిని భూమన కరుణాకర రెడ్డి అభినందించి, దుశ్శాలువతో సత్కరించారు.

## శ్రీకాళహస్తిలో దారుణం

- ఇద్దరు బిడ్డలకు ఉరివేసి తాను ఉరి వేసుకుని ఆత్మహత్య



శ్రీకాళహస్తి, జూన్ 16, మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ఈదులగుంట కాలనీలో దారుణం చోటు చేసుకుంది. ఇద్దరు మగబిడ్డలకు ఉరివేసి ఆ తర్వాత తల్లి ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం స్థానికంగా ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ తల్లి శివమ్మ(26) కూడా మృతి చెందింది. మృతి చెందిన ఆమె కుమారులు లోహితేశ్వర్(3), దేవ(9 నెలలు) కాగా కుటుంబ వివాదాలే ఆత్మహత్యకు దారి తీసినట్లు చెబుతుండగా అనుమానంతో భర్త శివయ్య(30)ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేతున్నారు.

## టీడీపీ నేతల సమక్షంలో సుధాకర్ నాయుడు జన్మదిన వేడుకలు



బుచ్చినాయుడుకండ్రిగ, జూన్ 16, మనం న్యూస్ : బుచ్చినాయుడు కండ్రిగ మండల టీడీపీ అధ్యక్షులు సుధాకర్ నాయుడు జన్మదిన వేడుక శుక్రవారం మండల టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. మండల స్థాయి టీడీపీ నేతలు కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కన్నయ్య నాయుడు, మునీయ్య, మధుసూదన్ నాయుడు, గోపి, బాబు, రమేష్,భూపయ్య,మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు రెవెన్యూ, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు



పూతలపట్టు, జూన్ 16, మనం న్యూస్: గ్రామాల్లో అధికంగా రెవిన్యూ విద్యుత్ సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు తెలిపారు. పూతలపట్టు ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ కుమారి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడప కార్యక్రమంలో ప్రజల ఇచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. అధికారులు గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరిస్తే మేము గ్రామాలకు వెళ్ళినప్పుడు ప్రజలు మమ్మల్ని గౌరవిస్తారని జగనన్న హౌసింగ్ కాలనీలు జూన్ 30 లోపల పూర్తి చేయించాలన్నారు. పూతలపట్టులో పూర్తయిన ప్రభుత్వ బిల్డింగులు, సిసి రోడ్లు రహదారులకు వెంటనే ప్రారంభోత్సవాలు పెట్టాలని పిఆర్ ఏఈకి ఎమ్మెల్యే తెలిపాడు. పోటుగనుమ సర్పంచ్ భాస్కర్ నాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు అవు తున్న మా గ్రామంలో దళితులకు ఇంతవరకు ప్రభుత్వ గృహాలు కట్టిం చలేకపో తున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనికి తాసిల్దార్ విజయభాస్కర్ సమాధానం ఇస్తూ పో టు కనుమ భూమిపై హైకోర్టులో వివాదం జరుగుతున్నదని కోర్టులో క్లియర్ అయ్యాక లబ్దిదారులకు పట్టాలిచ్చి ఇండ్లు కట్టిస్తామన్నారు. ఎం బండపల్లి ఎంపిటిసి యతీష్ మాట్లాడుతూ రహదారుల విస్తరణ కొంతమంది రైతులకు భూములు పోయాయి ఇంకా కొంతమందికి నష్ట పరిహారం రావాల్సి ఉన్నది వాటిని వెంటనే ఇప్పించాలని సభకు తెలియజేశాడు. ప్రభుత్వ పిఆర్ వర్క్ లో బయటపల్లె. గొడుగు చింత, గాండ్లపల్లె సచివాలయ పరిధిలో ప్రభుత్వ బిల్డింగులు పూర్తి కాలేదని సమదృష్టికి అధికారులు తీసుకొచ్చారు వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులకు తెలిపాడు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, జడ్పిటిసి దేవిక, ఎంపీడీవో గౌరీ, సింగల్ విండో అధ్యక్షులు జయ చంద్రారెడ్డి, దొరస్వామి రెడ్డి, ఎంఈఓ కృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఖాదర్ వలీ ఎంపిటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠంలో.. 19 నుంచి వారాహి నవ రాత్రోత్సవములు



- ప్రతిరోజు విశిష్ట వారాహి మంత్ర హోమాలు
- చురుకుగా ఏర్పాట్లు

చంద్రగిరి, జూన్ 16, మనం న్యూస్ : చంద్రగిరి నియోజక వర్గంలోని రామచంద్రాపురం మండలం రాయల చెరువు కట్టకు సమీపంలో యోగులు పర్వతం పాదం పీఠంలో వెలిసి ఉన్న శ్రీ శక్తి పీఠంలో కుర్తాళం పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వరానంద మహాభారతి స్వాముల వారి ఆశీస్సులతో, శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ రమ్యానంద భారతి స్వామిణి వారి ఆధ్వర్యంలో జూన్ 19 వ తేదీ ఆషాడ మాస్ శుక్ల అక్షం పక్షం పాడ్యమి సోమవారం నుంచి 28 వ తేదీ నవమి మంగళవారం వరకు అతి ప్రశస్తమైన ఆషాడ నవరాత్రులను గుప్త నవరాత్రులుగా నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీ శక్తి పీఠంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీ శక్తి పీఠ మహాక్షేత్రంలో వెలసిన శ్వేత వారాహి అమ్మవారి నవరాత్రులలో భాగంగా తొమ్మిది రోజులు అతి విశిష్టమైన వారాహీ మంత్ర హోమములు జరుగునని తెలియజేశారు. వీటిని గుప్త నవరాత్రులని వారాహి నవ రాత్రులని నిర్వహించుకుంటారని చెప్పారు.ప్రతి రోజూఉదయం 9 గంటల నుండి పదిన్నర గంటల వరకు మరియు 11 గంటల నుండి 12:30 వరకు, తిరిగిసాయంత్రం 5.30 గంటల నుండి 7.00 గంటల వరకు హోమములు చేయను న్నట్లు చెప్పారు. ఈ హోమ ములలో పాల్గొనే భక్తులు పైన తెలిపిన హోమం సమయాలను వినియోగించుకోవాల్సిందిగా కోరారు.హోమంలో పాల్గొనే భక్తులు ముందుగా బుకింగ్ చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము. అఖండ శక్తితో బాసిల్లే వారాహి అమ్మవారిని పూజించడం వలన భూములు సంబంధించిన ఆటంకాలు వివాదాలు విఘ్నాలు సమసిపోవునని వివరించారు.19 న ఆదివారాహి దేవిగా, 20న శ్రీ లక్ష్మీవారాహి దేవిగా, 21న శ్రీ బృద్వారాహి దేవిగా,22న శ్రీ లఘువారాహి దేవిగా,23 నా శ్రీ స్వప్నవారాహి దేవిగా, 24 నా ధూమ్రవారాహి దేవిగా,25 నా శ్రీ వజ్రవారాహి దేవిగా, 26 న శ్రీ శ్వేతవారాహి దేవిగా,27 వ తేదీన శ్రీ కిరాయి వారాహి దేవిగా అమ్మవారిని అలంకరించనున్నారని వివరించారు.ప్రతి రోజు మంత్ర హోమాలు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించ నున్నారని పేర్కొన్నారు. 108 విశిష్ట ద్రవ్యాలను హోమంలో సమర్పించ నునట్లు చెప్పారు.28 వ తేదీ పూర్ణాహుతి కార్యక్రమంతో వారాహి నవరాత్రులు ముగియనున్నాయని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున వారాహి నవరాత్రి ఉత్సవ హోమాలలో పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## వైసిపి నాయకులు గూండాల్లా వ్యవహరిస్తున్నారు

- జనసేన నేత రామదాస్ చౌదరి



మదనపల్లి క్రైమ్, జూన్ 16, మనం న్యూస్: వైసిపి నాయకులు గుండాల్లా వ్యవహరిస్తున్నారని జనసేన రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి అన్నారు. మదనపల్లి మండలం వేంపల్లి దళితవాడలో స్వాతి(20) పై వైసిపి నాయకులు ఉప సర్పంచి చాట్ల బయన్న అతని కుమారులు భార్య తదితరులు దాడి చేయడం తో ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్వాతిని జనసేన నాయకులు శుక్రవారం పరామర్శించారు. జనసేన పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం వారికి వైద్య ఖర్చుల నిమిత్తం పదివేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా గంగారపు రామ్ దాస్ చౌదరి, జంగాల శివరామ్ లు మాట్లాడుతూ.. హరిజన వాడ కి చెందిన అదెమ్మ, కదిరిప్ప కూతురు స్వాతి పై వైసిపి గుండాలు దాడి చేసి, దుర్భాషలాడి, అవమానించడంతో ఆ అమ్మాయి ఆత్మహత్యా యత్నం చేసుకునే పరిస్థితి కి వచ్చిందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి దగ్గర నుంచి జిల్లా మంత్రి , ఏమ్మెల్యే, కార్యకర్త వరకు దౌర్జన్యాలు, దాడులు చేయడం పరిపాటిగా మారిందన్నారు. పోలీస్ శాఖ వెంటనే స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని అవసరమైతే జనసేన పార్టీ తరుపున హైకోర్టు వరకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జంగాల శివరాం రాయల్, గడ్డం లక్ష్మీపతి, రెడ్డెమ్మ, శేఖర, రామక్రిష్ణ, కదిరిప్ప, అదేమ్మ, రవి, శివ, నరసింహులు, వెంకటరమణ, రఘు, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## 18న శ్రీకృష్ణరాయభారం

- సుబ్బరాజు నాట్య కళాపరిషత్



తిరుపతి ప్రెస్ క్లబ్, జూన్ 16, మనం న్యూస్ : ఈనెల 18 వ తేదీన శ్రీకృష్ణ రాయబారం నాటికను సుబ్బరాజు నాట్య కళాపరిషత్ అధ్యక్షులు కోనేటి సుబ్బరాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో స్థానిక మహతి కళాక్షేత్రంలో ఈనెల 18వ తేదీ ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు పితాపురం వారి సాంఘిక నాటిక చింత చచ్చినా ను నాటిక మొదట ప్రారంభించి అనంత రం ఆరున్నర గంటలకు అద్భుతమైన శ్రీకృష్ణరాయబారశీ పౌరాణిక నాటకాన్ని అద్భుతంగా ప్రదర్శిస్తున్నట్లు సుబ్బరాజు నాట్య కళాపరిషత్ కార్యవర్గ కమిటీ ఆమూరి సుబ్రహ్మణ్యం , సాంబోలు హరినాథ్ , గోపాల్ రావు, రాధాకృష్ణ, చంద్రబాబు నాయుడు తదితరులతో కలిసి సుబ్బరాజు మాట్లాడుతూ ఇటీవల అకాల మరణం పొందిన తన సోదరుడు కీర్తిశేషులు కోనేటి దుర్గరాజు (టిటిడి ఏఈఓ) జ్ఞాపకార్థం ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఉచిత ప్రదర్శనను అందరూ తిలకించి తమను ఆశీర్వదించాలని కోరారు.

## టాపర్లకు బహుమతులు



కుప్పం, జూన్ 16, మనం న్యూస్ : కుప్పం మండలం సంబంధించి చందం కొత్త ఇండ్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ఏర్పాటు చేశారుఈ కార్యక్రమంలో పాఠశాల స్థాయిలో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన ముగ్గురు టాపర్లకు బహుమతులు అందజేశారుగ్రామ సర్పంచ్ కుమార్ స్వామి చేతుల మీదుగా మొదటి బహుమతి ఆర్ సౌమ్య గౌడ 4వేలురూపాయలు రెండవ బహుమతి ఆర్ ఢిల్లీ బాబు 2500 మూడో బహుమతి ఏ అనురాధ 1500 రూపాయల బహుమతులు ఆయన చేతుల మీదుగా బహుకరించారుసర్పంచ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలు మంచి ఫలితాలు మెరుగుపరచడం వారిని బావి ప్రపంచ పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్య విలువ గొలుసును మెరుగుపరచడం కోసం జగనన్న ఆణిముత్యాలు పథకం రూపొందించిందని తెలియజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్కొండ నాయుడు మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచి క్రమ శిక్షణగా మెలుగుతూ విద్య పట్ల శ్రద్ధ వహించి కష్టపడి చదివితే అందరు కూడా మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పి ఎం సి సభ్యులు పురుషోత్తం ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో విద్యా కానుక కిట్లు పంపిణీ



కురబలకోట, జూన్ 16, మనం న్యూస్ : విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా పేర్కొన్నారు. మండలంలోని సీటీఎం జడ్పీ హైస్కూల్లో ఎమ్మెల్యే విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. షమీమ్ అస్లాం, మదనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ మనూజ రెడ్డి ఎంపీపీ రెడ్డెమ్మ, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ లు ఆనంద పార్థసారథి, మహేష్ పాల్గొన్నారు.

## శాంతిపురం తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన నరసింహులు



శాంతిపురం, జూన్ 16, మనం న్యూస్: శాంతిపురం మండల తహసిల్దారుగా శుక్రవారం ఏ. నర్సింహులు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన పుంగనూరు డిప్యూటీ తహసిల్దార్ గా బాధ్యతలు నిర్వహిస్తూ పదోన్నతి పై శాంతిపురం మండల తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నేతలు మండల రెవెన్యూ సిబ్బంది శుభాభినందనలు తెలిపి దుశ్శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిటి కౌలేష్, ఆర్ఐ మధుసూదన్, రీసర్వే డిటి ప్రవీణ్, మండల సర్వేయర్ సద్దాం హుస్సేన్ వీఆర్వోలు రామిరెడ్డి, యోగానంద, తాజ్ రెడ్డి, చెంగల్ రాయుడు, షఫీ, జయరాం, రాజా, అది మూర్తి, రాజేశ్వరి, అంజలి, పద్మజ, లోకే శ్వరి, వీఆర్ఏలు వేదవతి, గీత, జూనియర్ అసిస్టెంట్ వెంకటాచలపతి, ఏఎస్ఓ భాస్కర్, కార్యదర్శి బంతి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో సామాజిక తనిఖీ



రామసముద్రం, జూన్ 16, మనం న్యూస్: రామసముద్రం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన ఉపాధి హామీ తనిఖీ.ఇందులో భాగంగా శుక్రవారం 01,03, 2022 నుండి 31,03,2023 తేదీ వరకు జరిగిన 2400 పనులకు గాను 3.99 కోట్ల ఖర్చుకు సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగింది. సంచాలకులు మద్దిలేటి,సహాయక పథక సంచాలకులు, మధుబాబు, జిల్లా సహాయక విజిలెన్స్ ఆఫీసర్ ప్రకాష్,సోషల్ ఆడిట్ టీంఎస్ఆర్ పి చంద్ర మోహన్ హాజరయ్యారు. అభియోగాలు కురిజల ఫీల్ అసిస్టెంట్ విశ్వనాథను విడుదల నుంచి వైతొలగించి వేరే వారిని నియమించాలని సూచించారు. రామసముద్రం –1079,ఎఫ్ ఏ హేమావతి మరియు టిఏ లకు రికవరీ,అరికెల చంద్రశేఖర్ ఫీల్ అసిస్టెంట్ కు 2756 రూపాయలు రికవరీ,రాగి మాకులపల్లి టి ఏ కి పెనాల్టీ వెయ్యి రూపాయలు వేయడం జరిగింది. కురిజల ఫీల్ అసిస్టెంట్‌కు 2594 రూపాయల రికవరీ,మాలేనట్టం, కేసి పల్లి, చౌక్కా న్లపల్లి, నారుగేనపల్లి, ఎనిమిది మంది రైతులకు చనిపోయిన మొక్కల స్థానంలో తిరిగి నాటించాలని తెలిపారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న మోహన్ రెడ్డి



శ్రీకాళహస్తి, జూన్ 16, మనం న్యూస్ : శ్రీ స్వయంభు వరసిధి వినాయక స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులుమోహన్ రెడ్డి శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులుఅంజూరు శ్రీనివాసులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం శేషవస్త్రంతోసత్కరించి స్వామి అమ్మ వార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో వెంకట సుబ్బయ్య, దేవస్థానం పాలక మండలి సభ్యురాలు పసల సుమతి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, దేవస్థాన సిబ్బంది పసుపులేటి కామేశ్వరరావు, వేద పండితులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయున్ని సన్మానించిన గ్రామస్తులు



బంగారుపాళ్యం, జూన్ 16, మనం న్యూస్: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని కాటప్పగారిపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాలలో పనిచేసి వజ్రాలపురం పాఠశాలకు బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయులు రవి కుమార్‌ని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు రవికుమార్ మాట్లాడుతూ, గత ఏడు సంవత్సరాల ఆరు నెలల కాలంలో పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తానని అన్నారు విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టడంతో పాటు ఉపాధ్యాయులందరితో సమన్వయం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేశా నని వెల్లడించారు.విద్యార్థులు బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయులను చూసి కన్నీటి పర్యాంతం చెందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్, కాటప్పగారిపల్లి వైయస్ ఆర్సీపీ కన్వీనర్ పాల్యం కరుణాకర్,పాళ్యం చిరంజీవి,స్కూల్ కమిటీ చైర్మన్ ఆర్. కళావతి,జంగం. శ్రీనివాసులు,హిమజ, వంటవారు గోపెమ్మ, రమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుపతిలో భారీ అగ్ని ప్రమాదం







- మంటలు అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది
- భారీగా ఆస్తి నష్టం

తిరుపతి, జూన్ 16, మనం న్యూస్ : స్థానిక గోవిందరాజస్వామి ఆలయ సమీపంలో వున్న తెరు పక్క వీధిలో ఉన్న లావణ్య ఫొటో ఫ్రేమ్ వరక్స్ దుకాణంలో ఎగసిపడుతున్న మంటలు అగ్నిప్రమాదం. తిరుపతి నడిబొడ్డున..గోవిందరాజస్వామి ఆలయం సమీపంలో భారీ అగ్ని ప్రమాదం ఆలయం ముందు ఉన్న ఫోటో లామినేషన్ దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగాయి. దుకాణం మొత్తం ఫొటో ప్రేమ్లు ఉండటంతో ఒక్కసారిగా మంటలు పెద్దఎత్తున వ్యాపించాయి. మంటలు పెద్దఎత్తున చెలరేగడంతో భయాందోళనతో దుకాణంలో పని చేస్తున్న వారంతా బయటకు పరుగులు తీశారు. ఉవ్వెత్తున ఎగిసిన మంటలతో సమీప దుకాణంలో ఉన్న వారు సైతం భయాందోళన చెందారు. మంటలు చెలరేగిన దుకాణం సమీపంలోనే గోవింద రాజస్వామి ఆలయానికి చెందిన మహారథం ఉండటంతో భక్తులు ఆందోళన చెందారు. సమాచారం అందుకుని ఆక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది సుమారు రెండు గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. ఇరుకైన ప్రాంతం కావడంతో మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దూరం నుంచే మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. మంటలు చుట్టుపక్కలకు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది చర్యలు చేపట్టారు. భవనం ముందున్న ద్విచక్రవాహనాలు అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయాయి.

## గ్రేట్ ప్లేస్ టు వర్క్ అవార్డును గెలుచుకున్న అమర రాజా బ్యాటరీస్




తిరుపతి, జూన్ 16, మనం న్యూస్ : ఉద్యోగులందరికీ సానుకూలమైన పని వాతావరణాన్ని అందించడంలో సంస్థ యొక్క శ్రేష్ఠతను 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' గుర్తించింది. ఇందుకు గాను 2023 వ సంవత్సరానికి భారతదేశంలో ఉత్తమ కంపెనీలలో 55వ స్థానంలో అమర రాజా బ్యాటరీస్ నిలిచింది. భారతదేశంలోని ప్రముఖ పారిశ్రామిక మరియు ఆటోమోటివ్ బ్యాటరీల తయారీ సంస్థ అమర రాజా బ్యాటరీస్ లిమిటెడ్, 2023లో ఉద్యోగులు పనిచేయడానికి ఉత్తమమైన కంపెనీగా ప్రతిష్టాత్మకమైన గుర్తింపును పొందినట్లు వెల్లడించింది. 'ది గ్రేట్ ప్లేస్ టు వర్క్' నిర్వహించిన అధ్యయనం ప్రకారం, భారతదేశంలో పని చేయడానికి ప్రసిద్ధి చెందిన ఉత్తమ కంపెనీల జాబితాలో (2023) కంపెనీ అత్యంత ఆకర్షణీయమైన రీతిలో 55 వ ర్యాంక్ సాధించింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఆటోమోటివ్ ఇండస్ట్రియల్ బ్యాటరీస్, గౌరినేని హర్షవర్ధన్, మాట్లాడుతూ, తమ విజయానికి తమ ఉద్యోగులే చోదక శక్తి అనే నమ్మకంతో అమర రాజా బ్యాటరీస్ పునాది నిర్మించబడింది. సంస్థలోని ప్రతి వ్యక్తి వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి శక్తినిచ్చే మరియు స్ఫూర్తినిచ్చే సంస్కృతిని అందించడానికి తాము ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తాము. తాము అందుకున్న ఈ సర్టిఫికేషన్ మరియు ర్యాంకింగ్ తమ ఉద్యోగులు నేర్చుకోవడానికి మరియు ఎదగడానికి అంతులేని అవకాశాలను సృష్టించాలనే తమ అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. దీనిపైన జైకృష్ణ .బి, ప్రెసిడెంట్ – గ్రూప్ హెచ్ ఆర్, అమర రాజా గ్రూప్స్ స్పందిస్తూ అమర రాజా బ్యాటరీస్ అన్ని స్థాయిల ఉద్యోగులకు వృద్ధి మరియు ఆవిష్కరణల వాతావరణాన్ని పెంపొందించడాన్ని విశ్వసిస్తుంది, ప్రతి వ్యక్తి తమను తాము విలువైన వారుగా భావించటంతో పాటుగా వారి ఉత్తమమైన సహకారాన్ని అందించడానికి ప్రేరేపించబడతారు. ఈ గౌరవప్రదమైన ర్యాంకింగ్ మరియు సర్టిఫికేషన్ మా ఉద్యోగులు మరియు మేము సేవలనందించే కమ్యూనిటీలను సానుకూలంగా ప్రభావితం చేయాలనే మా ప్రయత్నాలకు నిజమైన ధృవీకరణ అని అన్నారు. ఈ అవార్డును ప్రముఖ వ్యక్తులతో కూడిన బృందం అందుకుంది; ఈ బృందంలో అమర రాజా గ్రూప్ ప్రెసిడెంట్- హెచ్ఆర్, జైకృష్ణ.బి, ఏఆర్‌బిఎల్ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్, సి.నరసింహులునాయుడు, ఏఆర్‌బిఎల్ న్యూఎనర్జీబిజినెస్, బిజినెస్ హెచ్ఆర్ హెడ్, వివిఎస్ శ్రీధర్; అమరాన్ నేషనల్ సేల్స్ హెడ్ , మనీష్ తులి; ఏఆర్‌బిఎల్ బిజినెస్ హెచ్ఆర్ హెడ్, ఆటో ఇండస్ట్రియల్ బ్యాటరీస్, రామమూర్తి మరియు ఏవిపి హెచ్ఆర్ జె.శేఖర్ వున్నారు. 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' (జిపిటిడబ్ల్యు) ఇన్స్టిట్యూట్ ప్రపంచ వ్యాప్తంగా వర్క్‌ప్లేస్ కల్చర్‌పై అథారిటీగా గుర్తింపు పొందింది. ఈ విశిష్ట సంస్థ తమ ఉద్యోగులకు సానుకూల పని వాతావరణాన్ని అందించడంలో రాణిస్తున్న సంస్థలను గుర్తిస్తుంది మరియు ప్రతి సంవత్సరం, అనేక కంపెనీలు వీరి సమగ్ర అధ్యయనంలో పాల్గొంటాయి. అమర రాజా బ్యాటరీస్ లిమిటెడ్కి అందించబడిన సర్టిఫికేషన్ మరియు ర్యాంకింగ్ , ఉద్యోగులను సర్వే చేయడం మరియు సంస్థ యొక్క పద్ధతులను అంచనా వేయడం వంటి కఠినమైన రెండు-దశల మూల్యాంకన ప్రక్రియ యొక్క ఫలితాలు.అమర రాజా బ్యాటరీస్ లిమిటెడ్ ఈ విశేషమైన గుర్తింపు పట్ల సంతోషంగా ఉంది మరియు తమ ఉద్యోగుల శ్రేయస్సు మరియు సంతృప్తిని నిరంతరం మెరుగుపరచడా నికి కట్టుబడి ఉంది.తమ ప్రయత్నాలను గుర్తించి, తమకు ఈ ప్రతిష్టాత్మకమైన గౌరవాన్ని అందించినందుకు 'ది గ్రేట్ ప్లేస్ టు వర్క్' ఇన్స్టిట్యూట్కి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తుంది.

## మహిళలకు అండగా మహిళా సమ్మాన్ సేవింగ్

- నూతన పథకాన్ని ప్రవేశపెట్టిన పోస్టల్ శాఖ
- మహిళలందరు అర్హులే : ఏఎస్‌పి సత్యనారాయణ

మహానంది, జూన్ 16, మనం న్యూస్ : మహిళలు ఆర్థికంగా పురోభివద్ధి సాదించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు రకాల పథకాలను అమలు చేస్తున్నాయి. ఆకోవలోనే తపాలా శాఖ ప్రస్తుతం మహిళల కోసం మహిళ సమ్మన్ సేవింగ్ సర్టిఫికెట్ అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం మహిళలకు ఎంతో అండగా నిలుస్తుందని నంద్యాల సబ్ డివిజన్ పోస్టల్ శాఖ ఏఎస్‌పి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన వారి నుండి మహిళలందరు, ఈ పథకంలో చేరేందుకు అవకాశం కల్పించిం దన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు బడ్జెట్లో ప్రవేశపెట్టిన ఈ పథకానికి ప్రచారం ఎక్కువగా కల్పించాలన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి పథకం అమలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ పథకంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

వన్ టైమ్ సేవింగ్ స్కీమ్ : కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖలో నూతనంగా ప్రవేశ పెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్ పథకం వన్ టైమ్ సేవింగ్స్ స్కీమ్ గా తెలిపారు. 2025 మార్చి32 వరకు మాత్రమే ఈ పథకం అమలులో ఉంటుందని తెలిపారు. ఈ పథకంలో చేరే అమ్మాయిలు, మహిళలు కనిష్ట పెట్టుబడి వెయ్యి రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఒకేసారి డిపాజిట్ చేయవచ్చన్నారు. ఇప్పటికే ఖాతా ఉంటే మూడునెలల దాటిన తరువాత మళ్ళీ ఖాతా తెరవవచ్చునని తెలిపారు. రెండు సంవత్సరాల తరువాత మెచ్చురిటీ కింద డబ్బులు డ్రా చేసుకోవచ్చునని తెలిపారు. అయితే వడ్డీ రేట్లు మాత్రం ఏడాదికి 7.5 శాతం ఉంటుందని అన్నారు. జాయింట్ అకౌంట్ తెరవడం కుదరదని తెలిపారు. మైనర్ బాలిక అయితే గార్డియన్ ద్వారా డిపాజిట్ చేసుకునే అవకాశం ఉందన్నారు.ఈ పథకం ప్రారంభించాలంటే ఆధార్, పాన్ కార్డ్, మూడు పాస్ ఫొటోలు, సమీప పోస్టాఫీసుకి వెళ్లి ఖాతా ప్రారంభించవచ్చన్నారు.ఏడాది తరువాత 40 శాతం డబ్బు ఉపసంహరించుకోవచ్చు నన్నారు. ఖాతాదారుడు మతిచెందితే నామినికి ఆ మొత్తాన్ని అందిస్తారని తెలిపారు. ఆరు నెలల తర్వాత రెండు శాతం వడ్డీని వదులుకొని ఖాతాను మూసివేయవచ్చునన్నారు.ఈ పథకాన్ని ప్రతి బాలిక, మహిళలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించండి

ములకలచెరువు, జూన్ 16, మనం న్యూస్: ములకల చెరువు స్థానిక సర్కిల్ కార్యాలయంలో గురువారం సీఐ సాధిక్ అలీ సర్కిల్ పరిధిలోని ఎస్సైలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోలీస్స్టేషన్లు ఎల్ల వ్పుడూ ప్రజలకు రక్షణ నిలయాలుగా ఉండాలని.. గ్రామాల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించి సిబ్బందితో క్రైమ్, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరిం చాలని పోలీస్స్టేషన్లకు వచ్చే వారికి అండగా ఉండి న్యాయం చేయాలన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడూ సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఇసుక అక్రమ రవాణా, అక్రమ మద్యం, కోడి పందాలు, పేకాట స్థావరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాబోయే ఎన్నికలలో వర్గ పోరు లేకుండా చూడాలని తెలిపారు.సివిల్ కేసులలో పోలీస్ వారు ఎలాంటి జోక్యం చేసుకోరాదని సూచించారు. పెట్రోలింగ్ సిబ్బంది పాత నేరస్తులపై రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి కూడా సమయపాలన, క్రమశిక్షణ పాటించాలన్నారు. కార్యక్ర మంలో ఎస్సైలు ఎస్ గాయత్రి,డి రవీంద్ర, రామాంజనేయుడు, ఏఎస్ఐలు నజీర్ భాష, రెడ్డప్ప నాయక్ పాల్గొన్నారు .

## తంబళ్లపల్లె విద్యార్థులకు ప్రత్యేక ప్రశంసలు




ములకలచెరువు, జూన్ 16, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆణిముత్యాలు కార్యక్రమం కురబలకోటలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తంబాలపల్లి మండల విద్యార్థులకు ఆణిముత్యాలు పథకంలో భాగంగా విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు ప్రశంసా పత్రాలు, ధ్రువపత్రాలు అందజేసి తంబళ్లపల్లె మండల విద్యార్థుల ప్రతిభను ప్రత్యేకంగా కొనియాడారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాది ప్రతి పాఠశాలలో 100% విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ఉపాధ్యాయులు కృషిచేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధన నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్ కుమార్, ఎంఈఓ త్యాగరాజు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దిశా యాప్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

ములకలచెరువు, జూన్ 16, మనం న్యూస్: ములకల చెరువు సర్కిల్ పరిధిలో ప్రతి ఒక్కరూ దిశా యాప్ ను అప్లోడ్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని సిఐ సాదిక్ అలీ అన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్ రావు ఆదేశాల మేరకు సిఐ సాదిక్ అలీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సాదిక్ అలీ ప్రజలకు దిశ యాప్ ప్రయోజనాలను వివరిస్తూ దిశయాప్ ను అప్లోడ్ చేయించారు. దిశ యాప్ ద్వారా మారుమూల గ్రామాలలో మహిళలపై జరిగే హింస, అరాచకాలు, దాడులు పై పోలీసులకు సమాచారం ఇస్తే వెంటనే బాధితులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా దిశయాప్ ద్వారా మహిళలు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి తమపై ఎలాంటి దాడులు, గృహహింస జరిగిన వెంటనే యాప్ ను ఉపయోగించుకోవాలని అదేవిధంగా తమ పరిధిలో సైతం ఇలాంటి సంఘటనలు జరిగిన వెంటనే సమాచారం ఇస్తే పోలీసులు సత్వరం స్పందించి తగు న్యాయం చేయడానికి ముందు ఉంటామన్నారు. ఈ దిశ యాప్ మారుమూల గ్రామాలలో సైతం అవగాహనకు మహిళా పోలీసుల సహకారంతో కృషి చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ప్రతిష్ట చేపడితే మాదిగలపై ఆధిపత్య కులాలు దాడులు చేస్తారా ?

- పొనగలదిన్నె గ్రామం మాదిగలపై దాడులు చేసిన ఆధిపత్య వర్గాల వారిని సర్పంచ్ నాగరాజుని అరెస్టు చేసి రిమాండ్ పంపాలి
- ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ



ఎమ్మిగనూరు, జూన్ 16, (మనంన్యూస్) : ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలం పోనకల దీన్నె గ్రామంలో మాదిగలు ఐక్యమత్యంతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్ ఏడు మంది వార్డు మెంబర్లతో పంచాయతీ తీర్మానం చేసుకొని స్థలం ఏర్పాటు చేసుకుని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకుంటున్న సందర్భంలో ఆ గ్రామానికి చెందిన సర్పంచ్ కుల వివక్షత అంటరాని తనముతో ఉద్దేశపూర్వకంగా ఆధిపత్య కు లాలను వెంటబెట్టుకొని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకుంటున్న మాదిగలపై వేట కొడవళ్ళు కట్టెలు రాడ్లు తీసుకొని దాదాపు 45 మంది దాకా విచక్షణ రహితంగా దాడులు చేశారు ఈ దాడుల్లో మహిళలకు యువకులకు చిన్న పెద్ద తేడా లేకుండా రక్త గాయాలయ్యాయి గాయాల పాలైన బాధితులు ఎమ్మిగనూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్నారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయకూడదు అని మాదిగలపై దాడులు చేసిన నిందితులందరినీ తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ పంపాలని ఎమ్మిగనూరు డిఎస్పిని కలిసి వినతి పత్రం సమర్పించి అనంతరం పొనగలదీన్నే గ్రామానికి పోయి అంబేద్కర్ విగ్రహం స్థలాన్ని పరిశీలించి అక్కడే ఉన్న ఎస్ఐని కలిసి మాదిగలకు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయుటకు పంచాయతీ తీర్మానం చేసిన స్థలంలో రెవెన్యూ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పోలీస్ అధికారులు తక్షణమే అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి మాదిగలపై దాడులు చేసిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపి ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకొని కుల వివక్షత అంటరానితనం నిర్మూలనకు జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులు అమలు చేయాలని ఎంఆర్పిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోందిమడుగుల టిఎం రమేష్ మాదిగ డిమాండ్ చేయడమైనది. జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పొనగలదిన్నె గ్రామంలో మాదిగలపై దాడులు చేసిన నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు సెక్షన్ 307 నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపాలని పోలీస్ అధికారులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జి హనుమన్న మాదిగ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్, పులకలదిన్నె గ్రామస్తులు ప్రదీప్ రవి కొండన్న సురేష్ ఎహన్ మునెప్ప మల్లేష్ భాగ్యమ్మ రుతమ్మ అరుణమ్మ వినోద్ అమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో భారీగా అక్రమాలు ?

- గ్రామంలో లేని వారికి మస్టర్లు వేసిన పట్టించుకోరు
- ఉపాధిహామీ పథకంలో ఎంపీడీఓ, ఏపీఓలకు పిర్యాదు చేసిన చర్యలు శూన్యం
- పని చేయని వారికి హాజరు వేయడంతో పనులు చేసే వారికి తక్కువ వేతనం
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న సీపీఐ, సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసి నాయకులు



నందికొట్కూరు, జూన్ 16, (మనం న్యూస్) : రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమమే ధ్యేయంగా వేసవి కాలంలో ఎలాంటి పనులు లేకుండా ఇబ్బందులు పడకుండా ప్రతి పేదవాడికి అన్నంపెట్టే దిశగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఈ పథకం పేదల కొరకు ఉపయోగ పడుతుందని సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుకున్నప్పటికి అది అధికారులకు, అందులో పని చేసే సిబ్బందికి, అధికార పార్టీ నేతలకు ఆదాయ వనరుగా మారింది. అధికారులు, కొందరు అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో ఉపాధి పనికి వెళ్లేనే మస్టర్ వేసి వేతనం పొందాల్సి ఉండగా గ్రామంలో లేకున్నా, కాలేజీలకు వెళ్తున్న వారికి కూడా ఉపాధి బిల్లులు వేస్తుండటం పలు ఆరోపణలు దారి తీస్తుంది. ఈ సంఘటన ఎక్కడో కాదు నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం ఎదురుపాడు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, ఉపాధి కూలీలు, ప్రజా సంఘాల నేతలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్న కొత్తపల్లి మండలం ఎదురుపాడు గ్రామంలో ఉపాధిహామీ పథకంలో అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని గ్రామస్తులు, ఉపాధి కూలీలు, ప్రజా సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో ఉపాధి లేక పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పేదలు ఆకలితో అలమటించకుండా ఉపాధి హామీ పథకం పనుల ద్వారా వేతనం తెచ్చుకొని కుటుంబాన్ని పోషించుకునేందుకు అండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంజిఎంఆర్‌జిఎస్ పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఎదురుపాడు గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్ళే కూలీలకు కొలతలు ఇచ్చి ఆ ప్రకారం పనులు చేస్తున్నారు అధికారులు. అయితే కొలతల ప్రకారం పనులు చేస్తున్న కూలీలు వారికి వేతనం కొలతల ప్రకారం రావడం లేదని సందిగ్ధంలో ఉన్నారు. అయితే కొలతల ప్రకారం పని చేసిన ఎందుకు వేతనాలు తక్కువ వస్తున్నాయని అనుమానం వచ్చి అధికారులను అడిగితే సమాధానం లేదు. అప్పుడే గ్రామ ప్రజలు అధికారులను నిలదీశారు. ఉపాధి పనులకు వేళ్ళని వారికి కూడా హాజరు వేసి మాకు రావాల్సిన వేతనంలో పనికి రాకుండా ఉద్యోగాలు చేసే వారికి, విద్యార్థులకు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలకు, డిగ్రీ చదివే విద్యార్థులకు కూడా ఉపాధి పనులకు వెళ్తున్నట్లు హాజరు వేసి ప్రభుత్వ నిధులను కొల్లగొడుతున్న. ఇంత జరుగుతుందని మండల అభివద్ధి అధికారులకు, ఏ పిఓ కు పిర్యాదు చేసిన పట్టించుకోలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఎదురు పాడు గ్రామంలో ఉపాధిహామీ పథకంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి : రమేష్ బాబు, సిపిఐ జిల్లా నాయకులు



కొత్తపల్లి మండలం ఎదురు పాడు గ్రామంలో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం చేసిన వారిపై విచారించి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి. పనులు చేసే ఉపాధి కూలీలకు వేతనాలు సక్రమంగా అందించాలి.

### ఉపాధి నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి : నరసింహులు, సీపీఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసి, ఉమ్మడి జిల్లా కార్యదర్శి



ఉపాధిహామీ పథకంలో అక్రమాలకు పాల్పడిన వారిపై విచారించి చర్యలు తీసుకోవాలి. ఎదురుపాడు గ్రామంలో రూ.లక్షల్లో అక్రమాలకు పాల్పడినట్లు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. పనులకు వెళ్లకుండా కళాశాలలకు వెళ్తున్న విద్యార్థులకు, ఉద్యోగులకు మస్టర్లు వేసి అక్రమాలు చేస్తున్నారని ఎంపీడీఓకు, ఏపీఓకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఈ విషయంపై వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

## అక్రమ మట్టి రవాణాను అరికట్టాలి



మహానంది, జూన్ 16, మనం న్యూస్ : మండలంలో అక్రమంగా అధికార పార్టీ నాయకులు ఎర్ర మట్టిని దౌర్జన్యంగా రవాణా చేస్తున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ రెవిన్యూ అధికారులు వాటిని పరిశీలించి అక్రమ రవాణాను అరికట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫకద్దీన్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా మహానంది మండలం అధికార పార్టీ నాయకులు ఎర్రమట్టి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. గాజుల పల్లె, గోపవరం గ్రామలలో చెరువులలోని మట్టిని అక్రమంగా రవాణా చేస్తూ లక్షలు గడుస్తున్నారని రెవెన్యూ అధికారులు కూడా కళ్ళు ఉన్న గుడ్డి వారిలా చూస్తూ పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు. గోపవరం గ్రామం చెరువులో విచ్చలవిడిగా మూడు ప్రొక్లెన్లను ఉపయోగించి 150 కి పైగా ట్రాక్టర్లు 10 కి పైగా టిప్పర్లు బహిరంగంగానే ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని తెలిపారు. గత రెండు రోజుల నుంచి పగలు రాత్రులు తరలిస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై పలు ఆరోపణలకు తావిస్తుందన్నారు. గ్రామంలో ట్రాక్టర్లు, టిప్పర్లు అతి వేగంగా వెళ్తుండటంతో ఏమైనా ప్రమాదాలు జరగవచ్చునని ప్రజలు భయాందోళనలో ఉన్నట్లు తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగితే అధికారులే పూర్తి బాధ్యత వహించాలసి వస్తుందని అన్నారు. వారి వెంట సామేలు, తదితరులు ఉన్నారు.

## స్పందన ఫిర్యాదుతో ఆక్రమణ స్థలాలు పంచాయితీ స్వాధీనం

వెల్దుర్తి, జూన్ 16, (మనం న్యూస్) : లక్షల విలువైన మరుగుదొడ్ల స్థలములు ఆక్రమణదారుల నుండి స్వాదినం. ఇది పంచాయతీ స్థలం అని బోర్డులు పెట్టిన అధికారులు, పేద దళితుల బలహీన వర్గాల ఆక్రమణలో ఉన్నవి మాత్రమే స్వాదినం. 13వవార్డు స్థలంలో బోర్డ్ ఎందుకు పెట్టలేదంటున్న పట్టణ ప్రజలు, పంచాయతీ అధికారుల చర్యల పట్ల పట్టణ ప్రజలు హర్షానికేతాలు. స్పందన ఫిర్యాదు కు 80% పరిష్కారం చూపిన పంచాయతి కార్యదర్శి, గత కొన్ని సంవత్సరాల కిందట కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ పథకం కింద సామూహిక మరుగుదొడ్ల వ్యవస్థ ను తొలగించింది. దీనిని ఆసరాగా తీసుకున్న కొంతమంది అక్రమణదారులు గ్రామపంచాయతీ స్థలాలపై కన్నేశారు. వెల్దుర్తి పట్టణంలోని మరుగుదొడ్ల స్థలాలు ఆక్రమణలకు గురైనా గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. కొంతమంది బడా బాబులు, రాజకీయ నాయకులు మరుగుదొడ్ల ఖాళీ స్థలాలను ఆక్రమించుకొని యాద్వేచ్ఛగా అనుభవిస్తున్నారు.మండలము లోని ఓ మాజీ ప్రజా ప్రతినిధి ఈ మరుగుదొడ్ల స్థలాలు ఆక్రమణ పై జగనన్న కు చెబుతాం (స్పందన) లో ఫిర్యాదు చెస్తూ లక్షల విలువైన పంచాయతి మరుగుదొడ్ల స్థలాలను ఆక్రమణ దారుల నుండి స్వాదేనం చేసుకోవాలి అని ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. వెల్దుర్తి పట్టణంలో గతంలో దాదాపు 13 సామూహిక బహిర్గత మరుగుదొడ్లు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి స్వచ్ఛభారత్ పథకం ద్వారా ఇండ్లలో వ్యక్తిగత మరుగుదొడ్లనునిర్మించుకోవాలని చెప్పి సామూహిక మరుగు దొడ్లను కు కుల్చివేయించింది. స్పందన ఫిర్యాదుతో కదిలిన పంచాయతి అధికారులు సిబ్బంది మొత్తం 13 స్థలాల్లో స్థానిక 1 వార్డు మరియు 12 వార్డు యందు స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు అక్కడ సెప్టిక్ లెట్రిన్ ఏర్పాటు చేసారు.అదే విధంగా 2,3 వార్డులలో స్థలము లలో అంగన్ వాడి కేంద్రాలు ఏర్పాటు చేసారు మిగతా 9 మరుగుదొడ్లుస్థలాల అనగా 4,5,6,7,8,11,14,15 వార్డులలో ఈ స్థలం గ్రామా పంచాయతి కి చెందినది అని బోర్డులు ఏర్పాటు చేసారు ఇక ఆత్యంత విలువైన 13 వార్డు మరుగుదొడ్డి స్థలములో ఎలాంటి బోర్డు ఏర్పాటు చేయకపోవడం పట్ల స్థానిక వార్డు, పట్టణ ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీసింది. గతంలో



ఎ పంచాయతి కార్యదర్శి చేయని సాహసం చేసి ఆక్రమణదారులు ఆక్రమించుకొన్న మరుడుగోడ్ల స్థలాల్లో పంచాయతి స్థలము అని బోర్డు ఏర్పాటు చేసి తిరిగి పంచాయతి స్వాదినము చేయడం పట్ల పంచాయతి కార్యదర్శి, పంచాయతి సిబ్బంది పట్ల పట్టణ ప్రజల్లో హర్షం వేలు బుచ్చుతున్నారు. ఈ ఒక్క సంఘంటన తో పంచాయతి పై గౌరవం పెరిగినట్లు అయింది అని ప్రజలు తెలియచేస్తున్నారు. కాని ఆ ఒక్క మరుగుదొడ్డి స్థలము లో కుడా పంచాయతి స్థలం అని బోర్డు ఏర్పాటు చేస్తే పంచాయతి అధికారుల పట్ల ఇంకా గౌరవ భావం పెరిగేదని పట్టణ ప్రజలు అంటున్నారు. ఎట్టకేలకు ఆక్రమణ గురైన పంచాయతి మరుగు దొడ్ల స్థలాలను ఎ విధంగా స్వాదినము చేసుకొని బోర్డు ఏర్పాటు చేసారు ఇక మిగిలి ఉన్న అ 13 వార్డు మరుగుదొడ్డి స్థలములో కుడా పంచాయతి స్థలం అని బోర్డు ఏర్పాటు చేసి చట్టం అందరికి సమానమే కానీ ఎవ్వరికి చుట్టం కాదని పంచాయతీ అధికారులు తెలియచేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. బడా బాబుల చేతిలో ఉన్న 13 వ వార్డ్ సామూహిక మరుగుదొడ్డి స్థలాన్ని అధికారులు చాలెంజిగా తీసుకొని స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా ఆ స్థలం లక్షల విలువ చేస్తుందని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ఆ స్థలంలో పంచాయతీకి సంబంధించి షాపులు నిర్మాణాలు చేసి బాడుగలకు ఇస్తే పంచాయతీ ఆదాయం పెరిగే అవకాశం చాలా ఉంది. కాబట్టి పంచాయతీ అధికారులు ఈ అవకాశాన్ని సద్వినం చేసుకుంటారనే ఆశాభావాన్ని పట్టణ ప్రజలు వ్యక్త పరుస్తున్నారు.

# అక్రమ మైనింగ్, రేషన్ బియ్యం రవాణాపై ఉక్కు పాదం మోపండి

- నకిలీ విత్తన మాఫియాను అరికట్టండి
- నకిలీ విత్తనాలు విక్రయించిన వ్యక్తులపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేయండి
- ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించండి
- ఎప్పటికప్పుడు మీడియాకు సమాచారం అందించండి
- కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి





నంద్యాల, జూన్ 16, మనం న్యూస్ : జిల్లాలో అక్రమ మైనింగ్, రేషన్ బియ్యం రవాణా, నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాల నియంత్రణకై బ్లాక్ స్పాట్లను గుర్తించి ఆ మేరకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అక్రమ మైనింగ్, రేషన్ బియ్యం రవాణా, నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాల నియంత్రణపై సంబంధిత అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి, డిఆర్ఓ పుల్లయ్య తదితర సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ అక్రమ మైనింగ్, రేషన్ బియ్యం రవాణా, నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాల నియంత్రణకై బ్లాక్ స్పాట్లను గుర్తించి టాస్క్ ఫోర్స్ బందాలచే విస్తత తనిఖీలను నిర్వహించాలన్నారు. అక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై పీడీ యాక్ట్ అమలు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఇరిగేషన్, మైనింగ్, సివిల్ సప్లై, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు జిల్లా, డివిజన్, మండల, గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటై గుర్తించిన బ్లాక్ స్పాట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించేలా ఉత్తర్వులు జారీచేసి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏర్పాటు చేసిన కమిటీలు సరైన రీతిలో పనిచేస్తున్నాయో లేదో తెలుసుకునేందుకు టాస్క్ ఫోర్స్ బందాలను ఏర్పాటు చేసి అక్రమ నిర్వాహకులపై ఉక్కు పాదం మోపాలన్నారు. గ్రామ మండల స్థాయి బందాల్లో రెవెన్యూ, పోలీసు, సంబంధిత అధికారులు ప్రతి రోజు గుర్తించిన బ్లాక్ స్పాట్లలో చురుకుగా పనిచేసి పై స్థాయి అధికారులకు సమాచారం ఇస్తూ తక్షణ చర్యలు గైకొనాలన్నారు. ఏదేని శాఖలో అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులు అందితే సంబంధ అధికారులు సంబంధిత అధికారులను బాధ్యులుగా చేస్తూ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతులు దిగుబడులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్న నేపథ్యంలో నకిలీ విత్తనాల విక్రయాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు వ్యవసాయాధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఇటీవల నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సో నకిలీ విత్తనాల మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారని... లేని పక్షంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలను బాధ్యులను చేస్తామని సియం వెల్లడించినట్లు కలెక్టర్ తెలిపారు. నకిలీ విత్తనాలు, రసాయనక ఎరువులు, పురుగుమందులు తదితర వాటిల్లో అక్రమాలు జరగకుండా ప్రతిరోజు తనిఖీలు నిర్వహించి వాస్తవ నివేదికలు అందజేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులను ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అక్రమ రవాణా, నకిలీ విత్తనాలు, రసాయనిక ఎరువుల నిల్వలు తదితర అంశాలపై మీడియాకు సమాచారం అందిస్తూ.... అసాంఘిక కార్య కలాపాల కట్టడిలో మీడియాను కూడా భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ రవాణా, రైతాంగం నష్టపోకుండా తీసుకోవాల్సిన అంశాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ బందాలు తనిఖీలు నిర్వహిస్తూ సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ఎస్పిని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు ముందు కొచ్చి పోలీసులకు సమాచారమిచ్చి సహకరించాలని ఆయన కోరారు. అనంతరం సంబంధిత అధికారులు అక్రమ అసాంఘిక కార్యకలా పాలపై తీసుకుంటున్న చర్యలపై వివరించారు. ఈ సమావేశంలో మైనింగ్, ఇరిగేషన్, సివిల్ సప్లై, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రద్దు చేసిన బస్సు సర్వీసులను పున:ప్రారంభించాలి

- ప్రజా రవాణా అధికారిని కలిసిన యువనేత ఎస్కేగిరి



హోళగుంద, జూన్ 16, మనం న్యూస్ : హోళగుంద – ఆదోని వయా హెబ్బటం రోడ్డు బాలేదని బస్సు సర్వీసులను రద్దు చేసిన సంగతి తెలిసిందే. అయితే రైతులు, వ్యాపారస్తులు తమ అవసరాల నిమిత్తం తరచూ ఆదోనికి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. మరీ ముఖ్యంగా విద్యాసంస్థలు ప్రారంభం అవడంతో ఈ రూటులో ఉన్న గ్రామాల్లోని విద్యార్థులు శిగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వస్తున్నారు. అయితే ఈ రూట్లో బస్సు సర్వీసులు రద్దు చేయడంతో రైతులు, వ్యాపారస్తులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బంది ఎదురుకోవాల్సి వస్తోంది. ఈ విషయాన్ని దష్టిలో ఉంచుకొని రద్దు చేసిన బస్సు సర్వీసులను యధావిధిగా పునః ప్రారంభించాలని ఎస్ కే.గిరి కర్నూలు నందు ప్రజా రవాణా అధికారి వెంకటరామం ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా రద్దు చేసిన బస్సు సర్వీసులను ప్రారంభించాలని కోరారు.

## టిడిపి కర్నూలు నగర మహిళా విభాగం కార్యదర్శి, చంద్రకళ బాయిని పార్టీ నుండి తొలగింపు



కర్నూలు సిటీ, జూన్ 16, మనం న్యూస్ : కర్నూలు నగర తెలుగు దేశం పార్టీ మహిళా విభాగం నగర కార్యదర్శి జె. చంద్రకళ బాయి ని తెలుగుదేశం పార్టీ నుండి తొలగించినట్లు కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. వీరితోపాటు కార్యకర్తలు జే. ఆశలత, జె వినయ్‌లను కూడా పార్టీ నుండి తొలగించారు. పార్టీ నేతలను అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు పార్టీ అంతర్గత సమావేశంలో మాట్లాడుకునే వ్యవహారాలన్నీ ఇతర పార్టీల వ్యక్తులకు చేరవేస్తూ కోవర్టుగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం అందడంతో వీరిని పార్టీ నుండి తొలగించారు. అంతేకాకుండా సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతూ పార్టీకి నష్టం కలిగించే విధంగా వీరు వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. కర్నూలు నగర పరిధిలోని వివిధ వార్డులకు చెందిన టీడీపీ ముఖ్య నాయకులతో పాటు కర్నూలు అసెంబ్లీ ఇంఛార్జిపై కూడా ఇప్పటికే పార్టీ నుండి సస్పెండ్ అయిన మాజీ సోషల్ మీడియా ఇంఛార్జి పాడాల సునీల్, ఇతరుల ద్వారా కూడా తప్పుడు ప్రచారం చేయిస్తున్నట్లు తెలిసిందన్నారు. ఈ విషయమై ఆయన చంద్రకళ బాయిని పిలిచి మాట్లాడగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం, కామెంట్లు చేయడం తనకు అలవాటు కనుక పెడుతున్నట్లు తనతో చెప్పడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో వీరిని పార్టీ పదవి నుండి తొలగించడంతో పాటు వీరి ప్రాథమిక సభ్యత్వం కూడా రద్దు చేస్తున్నట్లు లేఖలో తెలిపారు. ఇకముందు వీరికి తెలుగుదేశం పార్టీతో ఎలాంటి సంబంధం ఉండదని తెలియజేస్తూ ఆయన లేఖను విడుదల చేశారు.

## మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం



వెల్దుర్తి, జూన్ 16, (మనం న్యూస్) : మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో గత పది రోజుల నుండి మైనర్లు మోటార్ సైకిల్ డ్రైవింగ్ యువకుల రాష్ట్ర డ్రైవింగ్ అరికట్టాలని స్థానిక ప్రజలనుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడం తో ఎస్ఐ పి.చంద్రశేఖర్ రెడ్డి తన సిబ్బందితో శుక్రవారం మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా వాహనాలు నడుపుతున్న మైనర్లకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటార్ సైకిల్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన మైనర్లను, వారి తండ్రి తండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి ఇక మీదట మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుపడితే జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఒక రోడ్డు ప్రమాదం వల్ల ప్రమాదానికి గురైన వ్యక్తే కాకుండా తన కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని,, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో ప్రజలు తమ వంతు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఇక మీదట ఇలాంటి స్పెషల్డ్రైవ్లు కొన సాగిస్తామని అన్నారు. తల్లిదండ్రులు, దుకాణ యజమానులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఇలాంటి వాటికి ఎవరైనా సహకరిస్తే వారి పైన కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదాల నివారణ కొరకు ఎస్ఐ తీసుకున్న చర్యల పట్ల స్థానిక ప్రజల పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు.

## పర్యాటక శాఖ రెస్టారెంట్‌ను లీజుకు దక్కించుచుకున్న వెంకటరమణ



నంద్యాల, జూన్ 16, (మనం న్యూస్) : నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలోని సంగమేశ్వరం వద్ద గల పర్యాటక శాఖ రెస్టారెంట్ ను లీజు కు ఇచ్చుటకు జూన్ 15న పర్యాటక శాఖ కార్యాలయము, నంద్యాల నందు జరిగిన బహిరంగ వేలం పాటలో అధిక వేలం పాట పాడి దక్కించుచుకున్న సింగారం వెంకటరమణ పుష్పగుచ్ఛముతో గౌరవప్రదముగా, జిల్లా కలెక్టర్ వారిని కలవడం అయినది. మొదటి సంవత్సరం అడ్వాన్స్ లీజు అమౌంట్ 2,57,240 రూపాయలను డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో జిల్లా కలెక్టర్ చైర్మన్, జిల్లా పర్యాటక మండలి నంద్యాల వారికి అందజేయడమైనది. అని జిల్లా పర్యాటక సాంస్కృతిక శాఖ అధికారి సి హెచ్ ఎస్ సత్యనారాయణ తెలిపినారు.

## అత్యుత్తమ మైలేజ్‌తో హీరో బైక్

- హీరో మోటార్స్‌లో కొత్త బైక్ ప్రారంభించిన ఎస్ఐఎస్‌వి రమణ




నందికొట్కూరు, జూన్ 16, (మనం న్యూస్) : హీరోమోటార్ కార్ప్ గత 23 సంవత్సరాల నుండి నిరంతరాయంగా తన స్థానాన్ని నెంబర్ 1 టూ వీలర్ తయారీ కంపెనీగా కొనసాగిస్తోందని నందికొట్కూరు అర్బన్ ఎస్ఐఎస్‌వి రమణ పేర్కొన్నారు. పట్టణంలోని హీరో మోటార్స్ షోరూంలో నూతన బైక్ ను ఎస్ఐఎస్‌వి రమణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం షోరూం అధినేతలు మాట్లాడుతూ అశ్వక్ బాషా, అల్తాఫ్ హుసేన్ లు మాట్లాడుతూ హెచ్.ఎం.సి.ఎల్ ఉత్పత్తి నుండి అన్ని 2వీలర్ కస్టమర్లు ప్యాషన్, మోడల్, విపరీతంగా ఆమోదించబడిందని ఇప్పుడు అదే ప్యాషన్, వాహనం నేడు దేశవ్యాప్తంగా తమ సంబంధిత డీలర్‌ల ద్వారా వివిధ ప్రదేశాలలో తిరిగి ప్రారంభించబడుతోందన్నారు. లోకల్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు మరియు హీరో మోటోకార్ప్ కస్టమర్లు ఈ ప్యాషన్ ప్లస్ లో అంతర్నిర్మిత కొత్త ఫీచర్లు తో మెరుగైన పనితీరు ఇంజిన్ లైఫ్‌ని పెంచడం కోసం పూర్తిగా ఎఫ్ ఐ ఎనేబుల్డ్ ఇంజన్, యు ఎస్ బి రకం మొబైల్ ఛార్జ్, అసమాన రోడ్లపై సౌకర్యవంతమైన రైడ్‌లు, అద్భుతమైన డ్రైవబిలిటీ, మంచి టర్నింగ్ సామర్థ్యం మరియు పదునైన మలుపులు, తక్కువ రన్నింగ్ ధరతో మెరుగైన మైలేజీ ఇస్తుందన్నారు. 5 ఉచిత సేవలు మరియు 5 సంవత్సరాలు లేదా 70 వేల కిలోమీటర్ల వారంటీతో వినియోగదారులు మనశ్శాంతిని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వి ఎం కే మోటార్స్ అధినేతలు అశ్వక్ బాషా, అల్తాఫ్ హుసేన్, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల కర్షకుల హక్కుల పరిరక్షణ సిఐటియు ధ్యేయం

- సిఐటియు రాష్ట్ర నాయకులు గౌస్ దేశాయ్




దేవనకొండ, జూన్ 16, మనం న్యూస్ : నూతన ఆర్థిక విధానాలు ప్రపంచీకరణ నేపథ్యంలో ఉపాధి కరువుతున్న సందర్భంగా కార్మికులకు ఉపాధి, వారి హక్కుల పరిరక్షణకు సిఐటియు ఉద్యమస్తుందని కార్మికుల హక్కుల పరిరక్షణే సిఐటియు ధ్యేయం అని సిఐటియు రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం నాడు తెర్నేకల్ గ్రామంలో హమాలీ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు సందర్భంగా అరుణ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ వైసీపీ మండల కన్వీనర్ మల్లికార్జున వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, మాజీ ఉప సర్పంచ్ సత్యరాజ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. సిఐటియు మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఉపాధి కరువవుతున్న సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో యువత కష్టపడి పని చేస్తూ స్వతంత్రంగా ఉపాధి పొందుతూ గ్రామాల్లో ఇతరులకు ఆదర్శంగా నిలబడాలని పేర్కొన్నారు అదే విధంగా కలిసికట్టుగా యూనియన్ గా ఏర్పడడం ద్వారా కార్మికచట్టం ప్రకారం కొన్ని హక్కులు వస్తాయని హక్కుల ద్వారా కూడా కొంత లబ్ధి పొందొచ్చు వారి పేర్కొన్నారు గ్రామంలో కొత్తగా ఏర్పడిన హమాలి వర్కర్స్ యూనియన్ రైతులు, వ్యాపారుల తో సఖ్యతగా ఉండి పరస్పర సహకారంతో అవగాహనతో పని చేయాలని తద్వారా వీరోచిత పోరాట చరిత్ర గల తెర్నేకల్ గ్రామానికి మంచి పేరు తేవాలని వారు కోరారు ఎర్రజెండా నాయకత్వంలో అనేక పోరాటాలు తెర్నేకల్ గ్రామంలో జరిగాయని రైతులు ,ప్రజలు, సామాన్యులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం పోరాటం ద్వారా వచ్చాయని భవిష్యత్తులో కూడా ప్రజా సంఘాల కు గ్రామస్తులు సహకారం ఆదరించాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కార్మిక రైతు యువజన తదితర ప్రజాసంఘాల నాయకులు బజారి ,రాఘవరెడ్డి, మహబూబ్ బా,షా రైతు సంఘం మండల కార్యదర్శి సూరి సంజన, సిఐటియు మండల అధ్యక్షులు పాండు డివైఎఫ్ఐ మండల నాయకులు శ్రీనివాసులు, వీరేంద్ర గ్రామ పెద్దలు చిన్న యంకప్ప, చంద్రపురాముడు హమాలీలు సుధాకర్, ఏలియా, రవీంద్రబాబు, శాంతి, ల్లోకయ్య, రంగన్న, చిన్నా రంగన్న, బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి విశేష అభిషేకం

శ్రీశైలం, జూన్ 16, మనం న్యూస్ : శ్రీశైలం పుణ్యక్షేత్రంలో లోక కళ్యాణం కోసం దేవస్థానం వారు మంగళవారం రోజున ఉదయం ఆలయ ప్రాంగణంలోని కుమార స్వామి వారి గుడిలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి విశేషాలు పూజాదికాలు నిర్వహించబడ్డాయి. ప్రతి మంగళవారం కత్తికా నక్షత్రం, షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఈ విశేషాభిషేక మరియు పూజారికాలు నిర్వహించబడతాయి. దేవస్థానం వారు ఈ పూజలు సర్కారీ సేవగా స్వామివారికి నిర్వహిస్తారు. కుమారస్వామి వారికి పూజలు జరపడం వలన లోక కళ్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ వ్యాపార వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అనుగ్రహంతో శత్రుభాధలు గ్రహ పీడలు దష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతాన భాగ్యం లభిస్తుంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విరాజిల్లాలని ప్రకతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిచి పంటలు బాగా పండాలని పాడి సమద్ధిగా ఉండాలని జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని దేశంలో అగ్ని ప్రమాదాలు వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని జనులందరూ సుఖసంతోషాలతో ఉంటూ అర్చక స్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకము అర్చన తర్వాత సుబ్రహ్మణ్య స్తోత్రాన్ని పారాయణాలు చేయబడ్డాయి.

# దత్తత తీసుకున్న ఐదు గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

- కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్

కర్నూలు సిటీ, జూన్ 16, మనం న్యూస్ : సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన (ఎస్ఎజివై) పథకం కింద దత్తత తీసుకున్న ఐదు గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో సంసద్ ఆదర్శ్ గ్రామ యోజన (ఎస్ఎజివై) పథకం క్రింద జరుగుతున్న పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ డా.జి.సజనతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ 2014 అక్టోబర్ 11న భారత ప్రధాని నరేంద్ర మోదీ సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన (ఎస్ఎజివై) అనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివద్ధే ధ్యేయంగా ఈ పథకం అమలవుతోందని ఎంపీ పేర్కొన్నారు. జనాభాలో 60 నుంచి 70 శాతం గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తున్న నేపథ్యంలో గ్రామాలను పూర్తి స్థాయిలో అభివద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గంలో 472 గ్రామాలు ఉన్నాయన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టిన తర్వాత గ్రామాల్లో ప్రజలు సులభంగా తమ సమస్యలను సచివాలయాల ద్వారా పరిష్కరించుకోవడం జరుగుతోందన్నారు. అందువల్ల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలన్నీ దత్తత తీసుకున్న 5 గ్రామాల్లో అమలు చేస్తూ, ఆ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు సమగ్రమైన సాంఘిక పురోగతి కూడా చోటు చేసుకొని ఆదర్శంగా తీర్చిదిద్దితే, మిగిలిన గ్రామాలు కూడా వాటిని స్ఫూర్తిగా తీసుకొని అభివద్ధి చెందాలన్నది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని, ఆ దిశగా అధికారులు ఈ 5 గ్రామాలను అభివద్ధి చేయాలని ఎంపీ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారుల దష్టికి తీసుకొని వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని సర్పంచులకు సూచించారు. ఈ ఐదు గ్రామాలలో చేయాల్సిన పనులకు సంబంధించి నివేదికను తయారు చేయడం జరిగిందని, అందుకు సంబంధించిన పనులను ఐదు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు.




అదే విధంగా కర్నూలు నుండి బళ్ళారి వరకు వెళ్ళే దారిని టూ లేన్ హైవే నుండి 4 లేన్ హైవే గా నేషనల్ హైవే కన్వర్షన్ వారితో మాట్లాడి కన్వర్షన్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డీఎస్, వేదవతి నీటి ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని, అదే విధంగా గుండ్రేవుల ప్రాజెక్ట్ గురించి రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకొని వెళ్లి టేకప్ చేసే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని కర్నూలు జిల్లాకు కేటాయించిన ఉల్లి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌పై అవగాహన సదస్సులు, వెదురు సాగుకు సంబంధించి రైతులకు అస్సాంలో ఉన్న యూనివర్సిటీ నుండి ప్రొఫెసర్స్ తో రైతులకు అవగాహన సదస్సులు కల్పించాలని వాటి ఏర్పాటు కొరకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని కోరారు. ఎమ్మిగనూరు ప్రాంతంలో నేత కార్మికులు ఎక్కువగా ఉన్నారని, అందుకు సంబంధించిన టెక్స్టైల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. 700 నుండి 800 అడుగులు తవ్వుతున్నా బోర్‌లలో నీరు పడడం లేదని, సైంటిఫిక్ కమిటీతో వాటర్ మేనేజ్మెంట్ స్టడీ చేయించాలని కలెక్టర్ ని కోరారు. ప్రతి గ్రామంలో జన ఓషధి స్టోర్‌లు ఏర్పాటు చేసే విధంగా చూడాలని, తద్వారా ప్రజలకు మందుల ఖర్చు తగ్గుతుందని ఎంపీ సూచించారు. అదేవిధంగా అందుకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కర్నూల్‌లో ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ డా.జి.సజన మాట్లాడుతూ సన్సద్ ఆదర్శ్ గ్రామ యోజన పథకాన్ని మన ప్రధానమంత్రి ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం లో ఎంపిక అయిన గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం ద్వారా ఇతర గ్రామాలు కూడా స్ఫూర్తి పొందుతాయన్నారు. వివిధ శాఖల సమన్వయంతో అన్ని పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. వ్యక్తిగతంగా, సామాజికంగా పూర్తిస్థాయిలో ఈ గ్రామాలు అభివద్ధి చెందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చార్జ్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా ఈ గ్రామాలను సందర్శించి, మొక్కుబడిగా కాకుండా చిత్తశుద్ధితో గ్రామాల అభివద్ధికి కషి చేయాలని సూచించారు.ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మౌలిక వసతుల కల్పన జరుగుతోందని, అదేవిధంగా ఇతర పథకాల ద్వారా కూడా ఈ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వలసల నివారణ దిశగా కూడా దష్టి కేంద్రీకరించాలని, విద్య, ఉపాధి తదితర మార్గాల ద్వారా వలసలను పూర్తి స్థాయిలో ఆపాలన్న దఢ నిశ్చయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. సన్సద్ ఆదర్శ్ గ్రామ యోజన కింద ఎంపికైన గ్రామాల్లో పనుల పురోగతి అంతగా సంతప్తి ఇవ్వడం లేదని, వచ్చే సమావేశం నాటికి పూర్తిస్థాయిలో పురోగతి కనిపించేలా అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి మాట్లాడుతూ సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన (ఎస్ఎజివై) కార్యక్రమం కింద ఎమ్మిగనూరు మండలంలోని దైవందిన్నె గ్రామం, తుగ్గలి మండలంలోని రాతన గ్రామం, ఆస్పరి మండలంలోని యాటకల్లు గ్రామం, పెద్దకడబూరు మండలంలోని దొడ్డిమేకల గ్రామం, కర్నూల్ మండలంలోని నిడ్జూరు గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ గ్రామాల్లో ఇప్పటివరకు 104 అభివద్ధి పనులు మంజూరు కాగా, ఇందులో 74 పనులు పూర్తి కాగా, 30 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఈ గ్రామాల్లో మరికొన్ని పనులు మంజూరు అయ్యాయని, వీటిని విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్లో పొందుపరచడం జరుగుతుందని సీఈవో పేర్కొన్నారు. గ్రామాలలో వివిధ శాఖల ద్వారా చేయవలసిన పనుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, పంచాయతి సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## విడుదలైన ప్రత్యేక ఓటర్ల సవరణ 2024పై కలెక్టర్లు దృష్టి సారించాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా

కర్నూలు సిటీ, జూన్ 16, మనం న్యూస్ : విడుదలైన ప్రత్యేక ఓటర్ల సవరణ 2024పై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దష్టి సారించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మాట్లాడుతూ ఎలక్ట్రోల్ రోల్ నందు ఎక్కువ శాతం ఆడిషన్స్ /డిలిషన్స్ ఉండకుండా చూడాలన్నారు. ఒకవేళ అలా డిలిషన్స్ చేయాల్సి వస్తే సంబంధిత వ్యక్తికి నోటీసులు ఇచ్చి అడిషన్స్/డిలిషన్స్ చేసేలా చూడాలన్నారు. అదే విధంగా మున్సిపాల్టీల పరిధిలో ఎలక్ట్రోల్ రోల్స్‌ను ప్యూరిఫికేషన్‌లో భాగంగా ఇళ్లు లేని వారికి కూడా ఓటు హక్కు కల్పించేలా మున్సిపల్ కమీషనర్లును చర్యలు తీసుకోవాలన్నారు. రెండు శాతం ఎక్కువ డిలిషన్స్ ఉన్న వాటిపై దష్టి పెట్టాలన్నారు. ప్రీ యాక్టివిటీలో భాగంగా ఇంటింటికి వెళ్లి వెరిఫై చేయాలన్నారు. ఎలక్ట్రోల్ రోల్ నందు డిలిషన్స్ చేసిన వారి వివరాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ వ్యక్తిగతంగా వారికి నోటీసుకు అందజే యా లన్నారు. అనంతరం జిల్లాల వారీగా ఎన్నికలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫార్మ్ 6, 7, 8 మొత్తం కలుపుకొని 20,555 వచ్చాయని, అందులో ఇంకా 1,574 పెండింగ్ ఉన్నాయన్నారు. అడిషన్స్ కు సంబంధించి జనవరి వరకు 10,426 వరకు నమోదు చేయడం జరిగిందన్నారు. డిలిషన్స్ కు సంబంధించి 3,747 (0.2%) మంత్రాలయంలో ఎక్కువ శాతం ఉందని వాటిని పూర్తి స్థాయిలో తనిఖీ చేస్తామన్నారు. జెండర్ రేషియోకు సంబంధించి 1,010 ఉన్నాయని, ఈపి రేషియో ప్రస్తుతం 693 ఉందన్నారు. యువ ఓటర్లకు సంబంధించి 16,395 మంది నమోదు చేశామని సదరు వివరాలను పూర్తి స్థాయిలో పరిశీలించడంతో పాటు విద్యా సంవత్సరం ప్రారంభం అయిన నేపథ్యంలో కళాశాలలోని విద్యార్థులకు సచివాలయ సిబ్బందితో అవగాహన కల్పించి మిగిలిన వారిని కూడా నమోదు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాన్స్ జెండర్స్ కు సంబంధించి జిల్లాలో 299 మంది ఉన్నారని వారిని కూడా నమోదు చేసేలా చూస్తామన్నారు. రెలెస్ (నిరాశ్రయులు), పివిటిజిలను గుర్తించి నమోదు చేస్తామన్నారు. గ్రీవెన్స్ కు సంబంధించి ఇప్పటి వరకు 4,152 వచ్చాయని వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరించామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి వివరించగా యువ ఓటర్లకు నమోదు, ఈపి రేషియో మీద ప్రత్యేక దష్టి సారించాలని కలెక్టర్ కు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఎలక్ట్రోల్ రోల్ నందు అడిషన్స్/డిలిషన్స్ మీద ప్రత్యేక దష్టి ఉంచాలన్నారు. బిఎల్‌ఓలతో ఒకసారి ఇంటింటికి వెళ్లి వెరిఫై చేయాలన్నారు. అదే విధంగా 15 రోజులకు ఒకసారి బిఎల్‌ఓలతో ఏఈఆర్‌ఓలు సమావేశం నిర్వహించుకోవాలన్నారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డా.జి.సజన, జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, డిఆర్‌ఓ నాగేశ్వర రావు, ఆర్డీఓ హరిప్రసాద్, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లిఖార్జునుడు, అనురాధ, రమ, ఎన్నికల సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు పంట రుణాలు మంజూరు చేయండి

- నకిలీ విత్తనాలు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోండి
- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగల భరత్ కుమార్ రెడ్డి

నంద్యాల, జూన్ 16, (మనం న్యూస్) : ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతులు సాగు చేసుకుంటున్నారని. అర్హులైన రైతులు, కౌలు రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలానీ సమూన్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలానీ సామూన్, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి. ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ క్రా గిరిజ వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు, కౌలు రైతులకు పంట రుణాలుసకాలంలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. 12,890 సిసిఆర్సి కార్డుల జారీ లక్ష్యంలో భాగంగా 18 శాతం మాత్రమే పంపిణీ చేశారని. రి స్పెషల్ క్యాంపెయిన్ ఏర్పాటుచేసి గ్రామ సభలు నిర్వహించి సిసిఆర్సి కార్డులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నకిలీ విత్త నాలు, పురుగు మందులు, రసాయనిక ఎరువుల దుకాణాల్లో నామ మాత్రపు తనిఖీలు నిర్వహించకుండా సీరియస్ గా వ్యవహరించి నివేది కలు ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జీనుగ విత్తనాలు 4560 క్వింటాళ్లకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్న నేపథ్యంలో ఆ మేరకు సప్లై చేయాలని ఏపీ సీడ్స్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు. పండించిన పంట ఉత్పత్తుల ధరలను వైయస్సార్ సీఎం యాప్‌లో



అప్లోడ్ చేయాలన్నారు. రైతుల నుండి సీడ్ శాంపిల్స్ సేక రించి సంబంధిత ల్యాబ్ లకు పంపి ఫలితాలు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు ముమ్మర ఆకస్మిక దాడులు నిర్వహించాలన్నారు. ఉద్యాన శాఖ ద్వారా 50 శాతం సబ్సిడీపై టార్పాలిన్లు రైతులకు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సీడ్ శాంపిల్స్ సేకరించి పరీక్షలు నిర్వహించి రైతులకు అవసరమయ్యే నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలన్నారు. జూలై 8వ తేదీన 2022 సంవత్సరానికి సంబంధించిన క్రాఫ్ ఇన్సూరెన్స్ మొత్తాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి విడుదల చేస్తారని ఆయన తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు నెల రోజుల వ్యవధిలో ఇన్పుట్ సబ్సిడీ మొత్తాలను అందచేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే చెందుతుందన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా ఎద్దులకు ఇన్సూరెన్స్ వర్తించే విషయంపై విస్తత ప్రచారం కల్పించాలని పశుసంవర్ధక శాఖ జెడి ని ఆదేశించారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, మార్కెటింగ్, సెరికల్చర్, మార్క్ఫెడ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆగస్టు 31 నాటికి రీ సర్వే పూర్తి చేసేలా చర్యలు చేపట్టండి

- జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

కర్నూలు సిటీ, జూన్ 16, మనం న్యూస్ : ఆగస్టు 31 నాటికి జిల్లాలో రీ సర్వే పూర్తిచేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రెవెన్యూ అంశాలపై జిల్లాలోని డివిజన్ స్థాయి, మండల స్థాయి, అధికారులతో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ జిల్లాలో రీ సర్వే ను ఆగస్టు 31 తేదీ నాటికి ఫేస్ 2 లో జరుగుతున్న 25 గ్రామాల రీ సర్వే పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టోన్ ప్లాంటేషన్ సెప్టెంబర్ 30వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు, భూహక్కు పత్రాలను కూడా సెప్టెంబర్ 30 నాటికి పూర్తి చేయాలన్నారు రీ సర్వే పూర్తయిన 67 గ్రామాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను జూన్ 23 నాటికి పూర్తి చేయాలన్నారు. ల్యాండ్ కన్వర్షన్ కార్యక్రమాన్ని 15 రోజుల లోపల పూర్తి చేయాలన్నారు. పత్తికొండ, ఆదోని రెవెన్యూ డివిజన్లో పూర్తి చేసిన రీ సర్వేను స్ఫూర్తిగా తీసుకొని అదేవిధంగా కర్నూల్ రెవెన్యూ డివిజన్లో కూడా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జగనన్నకు చెబుదాం లో వచ్చిన వినతుల పరిష్కారంలో నాణ్యత ప్రధానమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సేవలు అందించడంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పుతున్నామన్నారు. ఒకవేళ గ్రీవెన్స్ రిజెక్ట్ చేస్తే సంబంధిత ఫిర్యాదుదారుని సచివాలయానికి పిలిపించుకొని ఎందుకు తిరస్కరించబడిందో వారికి వివరించాలన్నారు. త్వరలో జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నారన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా ఈ కార్యక్రమం కొనసా గనుందన్నారు. రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో భూ హక్కు పత్రా లను కూడా వేగవంతంగా పంపిణీ గావించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవిన్యూ కు సంబంధించిన వివిధ అంశాలపై డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ నాగేశ్వరరావు, జిల్లాలోని డివిజన్ స్థాయి, మండల స్థాయి, అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## విలువైన రెవెన్యూ రికార్డులను అధికారులు జాగ్రత్తగా భద్రపరచాలి

- ఆధునికరించిన ఆర్డీవో కార్యాలయంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన





కర్నూలు సిటీ, జూన్ 16, మనం న్యూస్ : విలువైన రెవెన్యూ రికార్డులను అధికారులు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం నగరంలో ఆధునికరించిన కర్నూలు ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ తో కలసి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్డిఓ కార్యాలయం ను చక్కగా ఆధునికరించారని చాలా బాగుందని సంతోషం వ్యక్తం చేశారు. నూతనంగా నిర్మించిన కార్యాలయం గదులను రూములను, పరిశీలించారు, ఆర్డీవో కార్యాలయం రికార్డు రూములను పరిశీలించి రికార్డులను క్రమబద్ధంగా ఉంచినందుకు సంతప్తి వ్యక్తం చేశారు, రెవిన్యూ రికార్డులు చాలా విలువైనవని, వీటిని భద్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రెవెన్యూ శాఖ ది కీలకపాత్ర అని, ఆ దిశగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం పక్కనే ఉన్న పాత ఎంప్లాయిమెంట్ ఆఫీస్ భవనాన్ని పరిశీలించి ఈ భవనాన్ని కూడా ఆధునికరించి మీటింగ్ హాలు ఏర్పాటు కు ప్రతిపాదనలు తయారుచేసి పంపాలని ఆర్డీవోను, ఆర్ అండ్ బి ఈఈ ని ఆదేశించారు.

### నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి :

నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.. కర్నూలు నగరం సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా కొండారెడ్డి బురుజు ప్రాంతంలో చేపడుతున్న ప్లాజా పనులను కలెక్టర్ పరిశీలించారు. కర్నూలు నగర కమిషనర్ భార్గవ తేజ సుందరీకరణ కు సంబంధించి కొండారెడ్డి బురుజు ప్రాంతంలోని చేపడుతున్న పనులను గురించి, అక్కడ నిర్మిస్తున్న ప్లాజా పనుల యొక్క మ్యాప్ ను చూపించి జిల్లా కలెక్టర్ కు వివరించారు. సుందరీకరణ పనులు బాగా చేయాలని, పర్యాటకులను ఆకట్టుకునే విధంగా నగరాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ నాగేశ్వరరావు, ఆర్డిఓ హరి ప్రసాద్, ల్యాండ్ సర్వే ఏడి రామ్మోహన్, దిశా డిఎస్పి సుధాకర్ రెడ్డి, మండలాల తహసిల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముంబై ఇండియన్స్ సంచలన నిర్ణయం..

**ఆ ముగ్గురు భారత ఆటగాళ్లకు గుడ్‌బై!**



హైదరాబాద్: ఐపీఎల్ 2023 సీజన్లో టైటిల్ గెలవలేకపోయిన మాజీ ఛాంపియన్ ముంబై ఇండియన్స్.. అప్‌కమింగ్ సీజన్‌పై ఫోకస్ పెట్టింది. ఐపీఎల్ 2024 సీజన్ కోసం ఇప్పటి నుంచే తమ ప్రణాళికలను సిద్ధం చేసుకుంటోంది.ఈ క్రమంలోనే ఈ ఏడాది డిసెంబర్లో జరిగే ఐపీఎల్ మినీ వేలం కోసం వ్యూహ రచన చేస్తోంది. అవసరమైన ఆటగాళ్లతో పాటు పనికిరాని ఆటగాళ్ల జాబితాలను సిద్ధం చేస్తోంది.ఇక వరుస ఓటములతో ఐపీఎల్ 2023 సీజన్ను ప్రారంభించిన ముంబై ఇండియన్స్.. తర్వాత సంచలన విజయాలతో అనూహ్యంగా ప్లే ఆఫ్స్ చేరింది. ముఖ్యంగా రెండో దశ టోర్నీలో వరుస విజయాలతో టైటిల్ రేసులోకి దూసుకొచ్చింది. కానీ బలహీనమైన బౌలింగ్ విభాగం ఆ జట్టు కొంపముంచింది. 14 మ్యాచ్లో 8 విజ యాలతో ప్లే ఆఫ్స్ చేరిన ముంబై.. గుజరాత్ టైటాన్స్‌తో క్వాలిఫ యర్-2లో ఓటమిపాలై ఇంటిదారిపట్టింది.స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా గైర్హాజరీతో పాటు జోఫ్రా ఆర్చర్ పేలవ ప్రదర్శన ఆ జట్టు కొంపముంచింది. ఈ క్రమంలోనే టీమ్కు పనికి రాని ఆటగాళ్లను సిద్ధం చేసుకుంది. ఈ జాబితాలోని ఓ ముగ్గురు భారత ఆటగాళ్లకు ముంబై ఉద్వాసన పలికే అవకాశం ఉంది.

1. పియూష్ చావ్లా
2. హృతిక్ షోకీన్
3. అర్షద్ ఖాన్

అయితే ఐపీఎల్ 2024 మినీ వేలానికి ముందు జరిగే దేశవాళీ క్రికెట్లో వీరి ప్రదర్శన ఆధారంగా ముంబై ఇండియన్స్ తుది నిర్ణయం తీసుకోనుంది.



## అంబటి రాయుడు ఓ పిల్ల బచ్చా

**శివలాల్ యాదవ్ సన్నిహితులు**

హైదరాబాద్ : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్సీఏ)కు క్యాన్సర్ రోగం పట్టిందని, అది నాలుగో దశలో ఉందని టీమిండియా వెటరన్ క్రికెటర్ అంబటి రాయుడు సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. బీసీసీఐ జోక్యం చేసుకుంటే తప్పా హెచ్సీఏకు పట్టిన ఈ రోగం ఇప్పట్లో నయం కాదని రాయుడు చెప్పుకొచ్చాడు. ఇటీవల ఓ ప్రముఖ తెలుగు చానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాయుడు తన కెరీర్కు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీమిండియాకు ఆడకుండా తెలుగు రాష్ట్రాలకు చెందినవారే అడగడుగున అడ్డు పడ్డారని ఆరోపించాడు. బీసీసీఐ మాజీ ప్రెసిడెంట్ శివలాల్ యాదవ్.. తన కొడుకు అర్జున్ యాదవ్ కోసం తన కెరీర్ను నాశనం చేశాడని తెలిపాడు. అర్జున్ యాదవ్కు తాను అడ్డుగా ఉన్నాననే మానసికంగా ఇబ్బంది పెట్టారని గుర్తు చేసుకున్నాడు. ఈ ఆరోపణలపై హెచ్సీఏ వివరణ కోసం సదరు చానెల్ ప్రయత్నించగా.. స్పందించేందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. హెచ్సీఏ అధికారులతో పాటు శివలాల్ యాదవ్ కూడా ముఖం చాటేసినట్లు సదరు చానెల్ పేర్కొంది. ఆఫ్ ద రికార్డు మాత్రం కెరీర్కు అండగా నిలిచి, ఓ గొప్ప జీవితాన్ని ప్రసా దించిన హెచ్సీఏపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదని హెచ్సీఏ అధికారులు అన్నట్లు తెలిపింది. తల్లిలాంటి హెచ్సీఏపై నిందలు మోపడం అంబటి రాయుడికి తగదని పేర్కొన్నట్లు సమా చారం. ఇక రాయుడి ఆరోపణలపై స్పందించి అతన్ని పెద్ద చేయడం తమకు ఇష్టం లేదని శివలాల్ యాదవ్ సన్నిహితులు పేర్కొన్నట్లు సదరు చానెల్ పేర్కొంది. హెచ్సీఏలో ఎన్నికలు జరుగుతుండటంతోనే రాయుడి ఆరోపణలపై మౌనంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాయుడి వ్యాఖ్యలకు స్పందించి రచ్చ చేసుకోవడం కంటే సైలెంట్గా ఉండటమే ముఖ్యమని శివలాల్ యాదవ్తో పాటు హెచ్సీఏ వర్గీయులు భావిస్తున్నట్లు సమా చారం. ఎన్నికలు పూర్తయిన తర్వాత రాయుడి వ్యాఖ్య లపై స్పందించే అవకాశం ఉన్నట్లు తెలు స్తోంది. ఇక వివాదాలకు కేరాఫ్ అడ్రస్గా నిలిచే హెచ్సీఏలో అంతర్గత కుమ్ములాటలు ఎప్పుడూ ఉంటూనే ఉంటాయి. గత ఎన్నికల్లో నెగ్గిన మహమ్మద్ అజారుద్దీన్ ప్యానల్ కూడా తర్వాత రెండుగా ఛీలిపోయింది. ఒకరిపై ఒకరు బహి రంగంగానే విమర్శలు చేసుకుంటూ పోలీస్ స్టేషన్ను కూడా ఆశ్రయించారు. అంతర్జాతీ మ్యా చ్ నిర్వహణ విషయంలోనూ టికెట్లు సరిగ్గా జారీ చేయలేక తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు.



## డబ్ల్యూటీసీ హీరోకు దక్కని చోటు!

బర్మింగ్‌హామ్: ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్లో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టో ఇంగ్లండ్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది.పిచ్ బ్యాటింగ్కు అనుకూలం గా ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు. ఈ మ్యాచ్ కోసం చాలా ఆతృతగా ఎదురు చూశామని చెప్పిన బెన్ స్టోక్స్.. వ్యక్తిగతంగా ఇది తనకు ప్రత్యేక అనుభూతినిస్తోందని చెప్పాడు. టాస్ గెలిస్తే తాము కూడా బ్యాటింగ్ తీసుకు నేవాళ్లమని చెప్పిన ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. తప్పని పరిస్థితుల్లో తుది జట్టులో ఒక మార్పు చేయాల్సి వచ్చిందన్నాడు. మిచెల్ స్టార్క్ స్థానంలో జోష్ హజెల్వు డ్ను జట్టులోకి తీసుకున్నట్లు చెప్పాడు. డబ్ల్యూటీసీ ఫైనల్లో స్టార్క్ అద్భుతంగా ఆడినా.. మ్యాచ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ కనబర్చినా జోష్ హాజెల్ వుడ్ కోసం ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నాడు.వర్క్లోడ్ మేనేజ్మెంట్లో భాగంగానే స్టార్క్కు రెస్ట్ ఇచ్చామని తెలిపాడు. సరైన ప్రిపరేషన్తో డబ్ల్యూటీసీ ఫైనల్ గెలిచామని, ఈ సిరీస్లో కూడా అదే తరహా ప్రణాళికలతో బరిలోకి దిగుతున్నామని ప్యాట్ కమిన్స్ తెలిపాడు. భారత్తో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో 209 పరుగుల తేడాతో జయాన్నందుకున్న ఆస్ట్రేలియా విశ్వ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్లో స్టార్క్ ఆల్రౌండ్ ప్రదర్శనతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషిం చాడు. బ్యాటింగ్లో కీలక పరుగులు చేసిన స్టార్క్ బౌలింగ్ రెండు వికెట్లు తీసాడు. మ్యాచ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ కనబర్చిన స్టార్క్ను పక్కనపెట్టడంపై ఆసీస్ అభిమానులు ఫైరల్ అవుతు న్నారు. టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన ఇంగ్లండ్ ఆదిలోనే ఓపెనర్ బెన్ డకెట్ (12) వికెట్ కోల్పోయింది. జోష్ హజెల్ వుడ్ బౌలింగ్లో బెన్ డక్కెట్ కీపర్ క్యాచ్గా వెనుదిరిగాడు. జాక్ క్రాలీ, ఓలి పోప్ ఇన్నింగ్స్ను ముందుకు నడిపి స్తున్నారు. తుది జట్లు:ఆస్ట్రేలియా: డేవిడ్ వార్నర్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, కామెరూన్ గ్రీన్, అలెక్స్ క్యారీ (కీపర్), ప్యాట్ కమిన్స్, నాథన్ లయన్, జోష్ హజెల్ వుడ్, స్కాట్ బోలాండ్ ఇంగ్లండ్: బెన్ డక్కెట్, జాక్ క్రాలీ, ఓలీ పోప్, జోరూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్, జానీ బెయిర్స్టో, మొయిన్ అలీ, స్టువర్ట్ బ్రాడ్, ఓలీ రాబిన్సన్, జేమ్స్ అండర్సన్



## ఫ్యామిలీ స్టార్ టైటిల్‌తో..?

రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ మరోసారి తన గీతా గోవిందం దర్శకుడు పరశురాంతో తన కొత్త సినిమా కోసం చేతులు కలిపాడు. నటుడు, దర్శకుడి కొత్త ప్రాజెక్ట్ ఇటీవల లాంఛనంగా ప్రారంభించబడింది. రావిషింగ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తోంది. తాజా సమాచారం ఏమిటంటే ఈ చిత్రానికి ఫ్యామిలీ స్టార్ అనే టైటిల్ పెట్టనున్నారు. గీతా గోవిందం అందరినీ ఆకట్టుకుంది మరియు ముఖ్యంగా ఈ చిత్రం కుటుంబ ప్రేక్షకులలో విపరీతమైన ప్రేమను పొందింది. ఇదే విధంగా మేకర్స్ మరోసారి ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేసినట్లు కనిపిస్తోంది. షూటింగ్ మొత్తం ఒకే షెడ్యూల్లో ముగించాలని చిత్రబృందం ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం విజయ్ దేవరకొండకు 13వ ప్రాజెక్ట్.

**మనం సినిమా** manamcinema

## పెళ్లంటే పార్టీ చేసుకోవడం కాదు...



మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా– బాలీవుడ్ నటుడు విజయ్ వర్మ డేటింగ్లో ఉంటున్నారని సోషల్ మీడియాలో ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. గోవాలో జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో జంటగా కనిపించడం, విజయ్ వర్మకు ముద్దు పెడుతున్న వీడియో వైరల్ అవడం, ఆ తర్వాత కూడా పలుమార్లు వీరు జంటగానే కెమెరాలకు చిక్కడంతో ఈ లవ్ మ్యాటర్ నిజమే అనుకున్నారంతా! కానీ తమన్నా మాత్రం అంత సులువుగా తన ప్రేమ విషయాన్ని బయటపెట్టలేదు. పైపెచ్చు.. మేమిద్దరం కలిసి ఓ సినిమాలో నటించాం.. అంతమాత్రానికే డేటింగ్ అనేస్తున్నారేంటి? అని ఫైర్ అయింది. అయినా అభిమానులకు మాత్రం తమన్నా నిజంగానే ప్రేమలో ఉన్నట్లు అనిపిస్తోందే అని అనుమానించారు. చివరికి వారి డౌటే నిజమైంది. ఈ మధ్యే గుట్టుచప్పుడు కాకుండా సాగిస్తోన్న తన ప్రేమాయణాన్ని అందరికీ చెప్పేసింది తమన్నా. విజయ్ వర్మతో డేటింగ్లో ఉన్నానని ఒప్పేసుకుంది. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించింది. 'నేను కెరీర్ ప్రారంభించిన కొత్తలో మహా అయితే హీరోయిన్ 8–10 ఏళ్లు మాత్రమే ఇండస్ట్రీలో రాణించగలదు అనుకునేదాన్ని. ఈ లెక్కన 30 ఏళ్లు వచ్చేసరికి నటిగా నా కెరీర్ ముగిసిపోయి పెళ్లి చేసుకుని ఇద్దరు పిల్లల్ని కనేస్తా అనుకున్నాను. ఆ తర్వాత ఏం చేయాలనేది ఆలోచించలేదు. కానీ ఇప్పుడు ముప్పై ఏళ్లు మీద పడ్డప్పటికీ అప్పుడే పుట్టినట్లుగా అనిపిస్తోంది. నాకు పునర్జన్మ లభించినట్లుగా ఉంది. పెళ్లనేది మనకు ఎప్పుడు చేసుకోవాలనిపిస్తే అప్పుడే ఆ దిశగా ఆలోచించాలి. పెళ్లంటే పార్టీ చేసుకోవడం కాదు, బాధ్యత. ఆ బాధ్యతను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్న ప్పుడే వైవాహిక బంధంలో అడుగుపెట్టాలి. అంతే తప్ప పెళ్లీడు వచ్చిందనో, ఎవరో అన్నారనో వివాహానికి ఒప్పేసుకోవద్దు' అని చెప్పుకొచ్చింది తమన్నా.

### సిటాడెల్ సిరీస్..

## సమంత పారితోషికం ఎన్ని కోట్లంటే?



ఏమాయ చేశావె చిత్రంతోనే కుర్రకారును బుట్టలో వేసుకునంది సమంత. తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకుంది. సూపర్ డీలక్స్ చిత్రంలో ఏ నటి నటించడానికి సాహసించని పాత్రను పోషించి తన ప్రత్యేకతను చాటుకుంది. అదేవిధంగా ఫ్యామిలీ మెన్ 2 అనే హిందీ వెబ్సిరీస్లో యాక్షన్ సన్నివేశాల్లో ఇరగదీసి ఆ సిరీస్ విజయానికి ముఖ్య కారణంగా నిలిచింది. అయితే కొంత కాలంగా సమంత కు బ్యాడ్ టైమ్ నడుస్తోంది. చైతో విడా కులు.. మయోసైటిస్ అనే వింత వ్యాధి బారిన పడడం, భారీ బడ్జెట్తో తెరకెక్కిన శాకుంతలం చిత్రం డిజాస్టర్గా నిలవడం వంటి పలు బాధాక రమైన సంఘటనలు సమంతను చుట్టుముట్టాయి. అయితే అలాంటి వాటిని ఎదురొడ్డి నిలబడి తన సినీ కెరీర్ను మరింత హైలెవెల్కు తీసుకుపోతోందీ హీరోయిన్. సాధార ణంగా పెళ్లయిన హీరోయిన్స్కు, అందులోనూ ఫ్లాపులను ఎదుర్కొంటున్న నటీమణులకు నూతన అవకాశాలు రావడం అంత ఈజీ కాదు. కానీ సమంత విషయంలో ఇది పూర్తి భిన్నంగా ఉంది. తనకు అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి. ప్రస్తుతం తెలుగులో విజయదేవరకొండ సరసన ఖుషి చిత్రంలో నటిస్తూనే బాలీవుడ్లో సిటా డెల్ వెబ్సిరీస్ చేస్తోంది. ఈ వెబ్సిరీస్లో నటించడానికి సమంత అక్షరాల రూ.10 కోట్లు తీసుకుంటుందని సమా చారం. అందుకే సమంత లెవలే వేరు అంటున్నారు అభిమాను లు. ఈ బ్యూటీ త్వరలో హాలీవుడ్లోకి ప్రవేశించే ప్రయ త్నాలు చేస్తున్నట్లు సామా జిక మాధ్యమాల్లో టాక్ వైరల్ అవుతుంది.

## గేమ్ చేంజర్ నుండి అంజలి లుక్..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పొలిటికల్ యాక్షన్ ఎంటర్టైనర్ గేమ్ చేంజర్. రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం లో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ తాజాగా ఈ చిత్రం నుండి అంజలి లుక్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ చిత్రంలో అంజలి కీలక పాత్రలో నటిస్తున్న సంగతి అందరికీ తెలి సిందే. నేడు నటి పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ ఆమె ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకం పై ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మ్యూజి కల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.